

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 27 జూలై 2025 పేజీలు 11


# వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు

- రాచకొండ సిపి జి.సుధీర్ బాబు
- 198 మంది పోకిరీలను పట్టుకున్న రాచకొండ షీ టీమ్స్



ఎల్బీనగర్,మేజర్ న్యూస్ ప్రతినిధి: బాలికలను, మహిళలను వేధించే పోకిరీలను రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ జి.సుధీర్ బాబు తెలిపారు. బస్టాండ్ లు, రైల్వే స్టేషన్లు,మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు,కూరగాయల మార్కెట్లు,బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ షీ టీమ్స్ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని,బాలికలను,మహిళలను వెంబడించే,వేధించే పోకిరీలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ, వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు సిపి సుధీర్ బాబు తెలిపారు.

మిగతా 2లో

# ప్రతిమ ఆసుపత్రి ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

- కార్పొరేట్ ఆసుపత్రులకు సామాజిక బాధ్యత ఉండాలి
- ప్రతి నెల రెండో శనివారం ఉచిత వైద్య శిబిరం
- ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్, ఎంఎల్ఏ కాలేరు వెంకటేష్



హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : కార్పొరేట్ ఆసుపత్రులు సామాజిక బాధ్యతలో భాగంగా కొంత మేరకు పేదలకు వైద్య సేవలను అందించాలని మాజీ ఎంపి, రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్, ఎంఎల్ఏ కాలేరు వెంకటేష్ అన్నారు. పూర్తిగా లాభార్జన అనే దృష్టితో కాకుండా ప్రజలకు వైద్య సేవలను అందించే ఉద్దేశ్యం తో ప్రతిమ ఆసుపత్రి ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడాన్ని వారు అభినందించారు. కాచిగూడలోని

మిగతా 2లో

## డెంగ్యూ వ్యాధి నివారణకు

# పటిష్ట చర్యలు చేపట్టాలి

- అదనపు కమిషనర్ (హెల్త్) సీ.ఎన్. రఘు ప్రసాద్
- సనత్ నగర్‌లో రెండు డెంగ్యూ కేసులు.. అప్రమత్తమైన బల్దియా అధికారులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): గ్రేటర్ హైదరాబాద్ నగరంలో డెంగ్యూ వ్యాధి నివారణ కోసం పకడ్బందీ చర్యలు చేపట్టాలని అదనపు కమిషనర్ (హెల్త్) సీ.ఎన్. రఘు ప్రసాద్ అధికారులను ఆదేశించారు.సనత్ నగర్ లో ఇద్దరు వ్యక్తులకు డెంగ్యూపాజిటివ్ రావడంతో జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. కమిషనర్ ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ (హెల్త్) సీ.ఎన్. రఘు ప్రసాద్ శనివారం సనత్ నగర్ లో డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదైన కాలనీలో ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటన పర్యటించారు.సనత్‌నగర్ బస్టాండ్

మిగతా 2లో




# ప్రతిమ ఆసుపత్రి ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

**మొదటి పేజీ తరువాయి :** ప్రతిమ ఆసుపత్రిలో శనివారం ఏర్పాటు చేసిన 'ఉచిత మెగా మల్టి స్పెషాలిటీ హెల్త్ క్యాంప్' ను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్, బిజెపి నాయకులు కన్నె రమేష్ యాదవ్, ప్రతిమ గ్రూప్ ఆఫ్ హస్పిటల్స్ అకడమిక్, మెడికల్ సర్వీసెస్ విభాగాధిపతి డాక్టర్ జి.హరిచరణ్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ ప్రసంగిస్తూ.. కొవిడ్ కాలం నుంచి వైద్యం ఖరీదుగా మారిందని అన్నారు. తీవ్రమైన వ్యాధులతో ఆసుపత్రులకు వచ్చే పేదల విషయంలో కార్పొరేట్ ఆసుపత్రులు సానుకూలంగా వ్యవహరించాలని కోరారు. వారి ప్రాణాలను నిలిపేందుకు సహకరించాలన్నారు. వైద్యులు ఉద్దేశపూర్వకంగా తప్పులు చేయరని, రోగుల పరిస్థితి విషమించినప్పుడు ఆసుపత్రుల్లో ఎవరైనా మరణిస్తే, రోగి బంధువులు ఆసుపత్రులపై, వైద్యులపై దాడులు చేయడం కూడా సరైందికాదన్నారు. ఎంఎల్‌ఏ కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రాణాపాయ స్థితిలో కార్పొరేట్ ఆసుపత్రులకు వస్తున్న పేద ప్రజలు ,వారు ఊహించిన దాని కంటే ఎక్కువ బిల్లు కావడంతో సర్వం కొల్పోతున్నారన్నారు. రోగాలు వచ్చిన అనంతరం ప్రజలు ఆసుపత్రులకు వెళ్లడం కంటే సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకుని వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. తన నియోజకవర్గ ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందించేందుకు ప్రతి నెల రెండవ శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, ఇందుకు అవసరమైన పూర్తి సహకారాన్ని తాము అందిస్తామన్నారు. ఇందుకు డాక్టర్ హరిచరణ్ స్పందిస్తూ.. తమ శక్తి మేరకు పలు వైద్య సేవలను పేదలకు ఉచితంగా అందిస్తున్నామని, ప్రజాప్రతినిధుల కోరిక మేరకు సామాన్య ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించేందుకు ప్రతి నెల రెండవ శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సభాముఖంగా ప్రకటించారు. ఆసుపత్రిలో ఉన్న ఆధునాతన వైద్య సేవలును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్, ఎంఎల్ కాలేరు వెంకటేష్ పరిశీలించారు. నగరం నడిబొడ్డున ఇంత మధ్యన వివిధ రకాల వైద్య సేవలను అందిస్తుండడం పట్ల వారు ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో ప్రతిమ గ్రూప్ ఆఫ్ హస్పిటల్స్ కార్డియాలజిస్టు డాక్టర్ కొండల్ రావు, జనరల్ ఫీజిషన్ డాక్టర్ సుప్రియ, గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీదేవి, ఆర్థోపెడిక్స్ డాక్టర్ శ్రీకృష్ణ, పల్మనాలజిస్ట్ డాక్టర్ దేదీప్య, డాక్టర్ జగదీష్, డాక్టర్ శ్రీధర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు

**మొదటి పేజీ తరువాయి :** రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్,షీ టీమ్స్ ఆధ్వర్యం లో ఈవ్ టీజర్లకు శనివారం రాచకొండ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో మహిళలను, యువతులను వేదింపులకు గురిచేస్తున్న 198 (మేజర్స్-83 ,మైనర్స్-115) మందిని షీ టీమ్స్ పట్టుకున్నారు. వారికి ఎల్ బి నగర్ సిపి క్యాంపు కార్యాలయం (ఉమెన్ సేఫ్టీ ఆఫీసు)లో, కౌన్సిలర్స్ తో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. జులై 1నుండి 15 తేదీ వరకు 229 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. అ ఫిర్యాదు లలో,ఫోన్ల ద్వారా వేధించినవి -40, సోషల్ మీడియా యాప్స్ ద్వారా-85,నేరుగా %-%104,వాటి లో క్రిమినల్ కేసులు-5,పెట్టిన కేసులు -74,122 మందికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని విమెన్ సేఫ్టీ వింగ్ డి.సి.పి టి.ఉషారాణి తెలిపారు. ముఖ్యమైన కేసులు : అశ్లీల ఫోటోలు పంపి వేధించిన వంట మాస్టర్ అరెస్టు,షీ టీమ్ కి అందిన పిర్యాదు మేరకు,ఒక మహిళ హెూటల్ నిర్వహిస్తూ,వంట చేయడానికి వంట మాస్టర్ గా ఒక వ్యక్తిని పెట్టుకున్నారు. ఆ వ్యక్తి కొన్ని రోజుల తర్వాత తనకు జీతం సరిపోవట్లేదని జీతం పెంచితే పని చేస్తానని,లేదంటే వదిలేస్తానని చెప్పి మద్యం సేవించి తరచుగా గోడవపడుతుండడం తో, హెూటల్ యాజమనురాలైన మహిళ అతనిని పనిలో నుండి తీసేశారు.తరువాత నిందితుడు ఆమెకు అసభ్యకరమైన మెసేజెస్ అశ్లీలమైన ఫొటోస్ పంపుతూ వేధించాడు.ఈ విషయంపై షీ టీం వారిని సంప్రదించగా పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసినట్లు తెలిపారు. మెట్రో స్టేషన్ లో పనిచేస్తున్న మహిళను వేధింపులకు గుర చేస్తున్న సహెూద్యోగి అరెస్టు :షీ టీమ్ కి అందిన ఫిర్యాదు మేరకు ఒక మహిళ హైదరాబాద్ మెట్రో స్టేషన్ లో ప్రైవేట్ ఉద్యోగిణి గా పని చేస్తుంది. అదే మెట్రో స్టేషన్ లో పనిచేసే నిందితుడు ఆమెను ప్రేమిస్తున్నానంటూ, అతని తో ఉండాలని ఆమెను వేధించేవాడు. ఆ మహిళ తనకు పెళ్లై పిల్లలు ఉన్నారు. తన దగ్గరికి రావద్దని చెప్పింది. అయినప్పటికీ నిందితుడు తన ప్రేమను వ్యక్తపరుస్తూ,సంబంధం పెట్టుకోవాలని వేధించడం తో, ఈ విషయంపై షీ టీం వారిని సంప్రదించగా పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు.

**సోషల్ మీడియాలో వేదిస్తున్న వ్యక్తి అరెస్టు:** షీ టీమ్ కి అందిన పిర్యాదు మేరకు, ఒక యువతి ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తుంది. గత మూడు సంవత్సరాల నుండి నిందితుడు ప్రేమించమని ,వాట్సాప్, ఇన్స్ స్టా గ్రామ్ ల ద్వారా మెసేజెస్ పంపుతూ వేధిస్తూ ప్రేమించకపోతే ఫోటోలను మార్ఫింగ్ చేసి ఆన్లైన్లో పెడతానని, అంతేకాక కుటుంబ సభ్యులకు, బంధువులకు పంపుతానని బెదిరించాడు.ఈ విషయంపై షీ టీం వారిని సంప్రదించగా పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు.

**బస్ స్టాండ్ లో న్యూసెన్స్ పోకిరీలు అరెస్టు:**
యాదగిరిగుట్ట బస్ స్టాండ్ వద్ద న్యూసెన్స్ చేస్తున్నారని సమాచారం రావడంతో వెంటనే స్పందించిన షీ టీమ్ యాదాద్రి అక్కడికి చేరుకొని న్యూసెన్స్ చేస్తున్నా పోకిరీలను అదుపులోకి తీసుకొని వారిపై యాదగిరిగుట్ట పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేశారు.

అవగాహన కార్యక్రమాలు : జులై 1 నుండి 15 తేదీ వరకు షీ టీమ్స్ రాచకొండ మొత్తం 73 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, దాదాపు 14175 మందికి మహిళా చట్టాలు, వారి యొక్క హక్కులు, నేరాలు జాగ్రత్తల గురించి వివరించి అవగాహన కల్పించినట్లు తెలిపారు.

**మెట్రో-రైల్ డెకాయిఆపరేషన్స్:**
రాచకొండ షీ టీమ్స్ మెట్రో రైళ్లలో డెకాయ్ ఆపరేషన్ల నిర్వహిం చి,మహిళా కంపార్ట్మెంట్‌లోకి వెళ్ళి ప్రయాణిస్తున్న (7) మంది పురుషులను పట్టుకుని మెట్రో స్టేషన్ అదికారుల ద్వారా ఫైన్ వేయించారు. మహిళలు వేదింపులకు గురి అయినప్పుడు వెంటనే షి టీం, రాచకొండ పోలీస్ విభాగం నెంబర్ 8712662111 ద్వారా, ఆ ప్రాంత షీ టీమ్ అధికారుల నంబర్లు భువనగిరి ఏరియా 8712662598 ,చౌటుప్పల్ 8712662599,ఇబ్రాహీంపట్నం 8712662600, కుషాయిగూడ, 8712662601, ఎల్బీనగర్ 8712662602,మహేశ్వరం 8712665299, మల్కాజీ గిరి 8712662603, వనస్థలిపురం 8712662604, యాదాద్రి -8712665300 లకు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు. విమెన్ సేఫ్టీ వింగ్ డి.సి.పి టి. ఉషా రాణి, ఇన్స్పెక్టర్ ఎం.ముని,జి. అంజయ్య, అడ్మిన్ ఎస్ఐ రాజు షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థి ఎన్నికలు

## బాల్యంలోనే బాధ్యతలపై అవగాహన పెంపొందించాలి : శ్రీ చైతన్య ఏ.జి.ఎమ్ సతీష్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బాల్యంలోనే బాధ్యతపై అవగాహన పెంపొందించుకుంటె భవిష్యత్తులో అవి బలపడతాయని, ఒక ఇంటిని నడపాలన్నా, దేశాన్ని నడపాలన్నా సమర్ధవంతమైన బాధ్యతల నిర్వహణ, నైపుణ్యం ఎంతైనా అవసరమని తెలంగాణ శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏ.జి.ఎమ్ సతీష్ అన్నారు. హస్తినాపురంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం నిర్వహించిన ఇన్వెస్టిట్యూర్ సెర్మని కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి శ్రీ చైతన్య శాస్త్ర సాంకేతిక రంగంలో విధ్యార్థులను తీర్చి దిద్దడంలో సామూహిక జీవన విధానం కోసం సాంఘిక అవగాహన, నిర్వహణ సామర్ధ్యాన్ని కూడా విధ్యార్థులలో నింపేందుకు పని చేస్తుందన్నారు. హస్తినాపురం విధ్యార్థులకు ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో గెలుపొందిన వారికి బ్యాడ్జి బహుమతిగా అందజేశారు. స్కూల్ హెడ్ బాయ్, స్కూల్ హెడ్ గర్ల్‌తో పాటు క్రీడా, సాంస్కృతిక ప్రతినిధులుగా గెలిచిన వారికి, వారి వారి బాధ్యతలను తెలియజేస్తు వాటిని సక్రమంగా అమలయ్యే విధంగా చేయాలని ప్రాస్థావించారు. చిన్నపుడే నాయకత్వ లక్షణాల పట్ల శిక్షణ ఇవ్వడం ద్వారా రేపటి భవిష్యత్తుకు గొప్ప నాయకత్వం, ప్రజాస్వామ్యం మనుగడ చెందుతుందని గుర్తు చేశారు. విశాలమైన దేశంలో విస్త్రతమైన ప్రజాస్వామ్యానికి ఇలాంటి ఎన్నికలు అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముందు విధ్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య హస్తినాపురం బ్రాంచ్ ప్రన్సిపల్ బి. ఉష, ఆర్.ఐ, రవీందర్‌రెడ్డి, కో ఆర్డినేటర్స్ రవికుమార్, రుబీనా, ఏ.ఐ క్రాంతి, డీన్ ప్రవీణ్‌కుమార్, జోనల్ పి.ఈ.టి అమేన్‌బాబు, పి.ఈ.టి అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## డెంగ్యూ వ్యాధి నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**మొదటి పేజీ తరువాయి :**సమీపంలోని ఎస్ఆర్టి కాలనీలో డెంగ్యూ బాధితులతో రఘు ప్రసాద్ నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ కేసులు నమోదైన కాలనీ లలో జ్వరపీడుతులు, అనుమానితులకు డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు చేయాలని వైద్యాధికారులు ,సిబ్బందికి సూచించారు.దోమల ద్వారా సంక్రమిం చే వ్యాధులను ఎదుర్కోవడానికి, జీహెచ్ఎంసి ఎంటమాలజీ బృందాలు అవగాహన డ్రైవ్‌లు, యాంటీ-లార్వా ఆపరేషన్‌లు క్రమం తప్పకుండా చేపట్టాలన్నారు.దోమలు సంతానోత్పత్తి ప్రదేశాలను గుర్తించడంతో పాటు నివారణ చర్యలు చేపట్టాలన్నారు.స్లమ్స్, స్కూళ్లు, హాస్టళ్లలో యాంటీ-లార్వల్ ఆపరేషన్స్‌ను ఉద్ధృతం చేయాలన్నారు. ఇంటి లోపల పరిసరాల్లో వర్షపు నీరు నిల్వకుండా చూసుకోవాలనీ ప్రజలకు అదనపు కమిషనర్ సూచించారు. హెల్త్ జాయింట్ కమిషనర్ శంకర్, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ చంద్ర శేఖర్ రెడ్డి, హెల్త్, మలేరియా విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కిమ్స్-సన్‌షైన్ హాస్పిటల్ లో అధునాతన భుజం మార్పిడి విజయవంతం

**దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా రివర్స్ షోల్డర్ రీప్లేస్మెంట్ సర్జరీ - డాక్టర్ బి చంద్రశేఖర్**




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్‌లో వైద్యులు దక్షిణాఫ్రికాకు చెందిన 27 సంవత్సరాల యువకుడికి ప్రమాదంలో భుజం ఎముక విరిగిపోయి, భుజం కదపలేని పరిస్థితిలో బాధపడుతూ చికిత్స కోసం వచ్చిన యువకుడికి డోనర్ ఎముక గ్రాఫ్ట్‌ను ఉపయోగించి రివర్స్ షోల్డర్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. దక్షిణ భారతదేశంలో ఈ అధునాతన భుజం మార్పిడి శస్త్రచికిత్స మొట్టమొదటిది.రోగి భుజం పైభాగపు చేతి ఎముక (ప్రాక్సిమల్ హ్యూమరస్) విరిగిపోవడం మరియు ఎముక పూర్తిగా దెబ్బతింది, దీంతో భుజం కలప లేని పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి కేసులు ముఖ్యంగా యువ రోగులలో చికిత్స చేయడం చాలా క్లిష్టమైనది. సమగ్రంగా పరిశీలించిన అనంతరం, డాక్టర్ బి. చంద్రశేఖర్ నాయకత్వంలోని నిపుణులైన ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స వైద్యుల బృందం, ప్రాక్సిమల్ హ్యూమరస్ అలోగ్రాఫ్ట్‌తో కలిపి రివర్స్ షోల్డర్ ఆర్థ్రోప్లాస్టీ చేయాలని నిర్ణయించారు %-% ఈ ప్రక్రియలో సర్టిఫైడ్ బోన్ బ్యాంక్ ద్వారా పొందిన డోనర్ ఎముక టిష్యూ ద్వారా దెబ్బతిన్న భాగాన్ని పున నిర్మించారు. షోల్డర్ రీప్లేస్మెంట్ లో ఈ ప్రక్రియ చ అరుదైనది మరియు అత్యంత క్లిష్టమైనది. నాలుగు గంటల పాటు జరిగిన శస్త్ర చికిత్స అనంతరం రోగి పూర్తిగా కోలుకున్నాడని డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. రివర్స్ షోల్డర్ రీప్లేస్మెంట్ భుజంలో ఎముక లేదా కండరాలు బాగా దెబ్బతిన్నప్పుడు నొప్పిని తగ్గించి భుజం కదలికలను మెరుగుపరచడానికి షోల్డర్ రీప్లేస్మెంట్ ఎంతో ఉపయోగపడుతుందని కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్ షోల్డర్ సర్జరీ డైరెక్టర్ డాక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. కిమ్స్-సన్‌షైన్ హాస్పిటల్‌లోని సన్‌షైన్ బోన్ అండ్ జాయింట్ ఇన్‌స్టిట్యూట్, అత్యాధునిక ఆర్థోపెడిక్ చికిత్సలో అగ్రగామిగా కొనసాగుతూ, అత్యంత క్లిష్టమైన కేసులకైనా ప్రపంచ స్థాయి పరిష్కారాలను అందిస్తున్నారు.

# నేడు మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్

## కమలాసుధీర్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన చేపూరి శంకర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఈనెల 27వ తేదీ ఆదివారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహిస్తున్నామని కార్యక్రమానికి హాజరు కావాలని జయచంద్రారెడ్డి ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ కమలాసుధీర్‌రెడ్డిని సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ కోరారు. ఈ మేరకు శనివారం ఆమెను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. తలసీమియా రోగుల కోసం నిర్వహించే ఈ బ్లడ్ డొనేషన్ క్యాంప్‌లో యువత, విధ్యార్థి, సామాజిక సేవకులు, అభిమానులు పాల్గొని రక్తదానం చేయాలని ఈ సందర్భంగా శంకర్ కోరారు.

సూర్య
www.suryaa.com



# లులు మాల్‌లో కార్గిల్ విజయోత్సవ వేడుకలు

## త్రివిధ దళాల విశ్రాంత అధికారులకు ఘన సన్మానం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లిలోని లులు మాల్ లో కార్గిల్ విజయ్ దివస్ వేడుకల ను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు త్రివిధ దళాల విశ్రాంత అధికారులను లులు మాల్ యాజమాన్యం ఘనంగా సన్మానించింది. దీనిలో తెలంగాణ రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ కర్నల్ పి. రమేష్ కుమార్ సైతం పాల్గొన్నారు. రీజినల్ డైరెక్టర్ అబ్దుల్ ఖాదీర్ షేక్ మాట్లాడుతూ.. భారత సైన్య చరిత్రలో కార్గిల్ యుద్ధం సువర్ణ అక్షరాలతో లిఖించదగిన గొప్ప అధ్యాయం అన్నారు. ఇండియన్ ఆర్మీ ధైర్య సాహసాలకు, సైనికుల అసమాన శక్తి పోరాటాలకు ఈ యుద్ధం ప్రతీక అని పేర్కొన్నారు. అత్యంత సంక్లిష్టమైన మంచుతో నిండిన పర్వత ప్రాంతాల్లోనూ గొప్పగా పోరాడిన మన సైనికుల శక్తి సామర్థ్యాలు గొప్పవని కీర్తించారు. 80 రోజులకు పైగా పోరాడి మన దేశానికి చిరస్మరణీయ విజయాన్ని అందించారన్నారు. ఆర్మీ అధికారులు మాట్లాడుతూ.. తాము పాల్గొన్న యుద్ధ అనుభవాలని పంచుకున్నారు. తర్వాత ఈ యుద్ధంలో అమరులైన సైనికులను జ్ఞాపకం చేసుకుని నివాళి అర్పించారు. తర్వాత లులు మాల్ యాజమాన్యం విశ్రాంత అధికారులను సన్మానించారు. అనంతరం ఎండ్ ఆఫ్ సీజన్ సేల్ లో భాగంగా నిర్వహించిన లులు గ్రాండ్ షాపింగ్ కార్నివల్-2025 లక్కీ డ్రా కూపన్లను తీసి విజేతలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ విశ్రాంత అధికారులు కర్నల్ నగేష్, కెప్టెన్ చంద్రశేఖర్, వింగ్ కమాండర్ రాధాకృష్ణ, కమాండర్ అశోక్ కుమార్, లులు మాల్ రీజినల్ మేనేజర్ మహ్మద్ షరీఫ్, జీఎం విమేష్, మాల్ మేనేజర్ ఎడిల్ అరసన్, ఫైనాన్స్ మేనేజర్ ఫర్హాన్ తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీ డిపార్ట్‌మెంట్ ఛైర్మన్‌గా వినోద్ కుమార్

జల్ పల్లి, మేజర్ న్యూస్ :జల్ పల్లి మున్సిపాలిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ ఛైర్మన్ గా యంజాల వినోద్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో మహేశ్వరం నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, టీపీసీసీ కార్యదర్శి, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవ ర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ ఛైర్మన్ వత్తుల నారాయణ, సమన్వయకర్త స్వర్ణ గంటి సుభాష్, జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, జల్ పల్లి ఐఎన్ టియుసి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

COURT NOTICE
IN THE COURT OF THE
HON'BLE XIX th JUNIOR CIVIL
JUDGE CITY CIVIL COURT:
AT HYDERABAD
O.S. NO 2960 OF 2025
BETWEEN:
1. Mrs.Nagamani Ayyagari & 2 others ...PLAINTIFFS
And
1. The Tahsildar, Amberpet Mandal, Amberpet, Hyderabad.
2. All Concerned ...Defendants
PUBLIC NOTICE
The plaintiffs had filed the above suit for declaration to declare as legal heirs of Late Sista. Suryanarayana murthy And Late Sista.Kamala (Both Father&Mother of Plaintiffs No.1to3) that is both mother and father. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 25/08/2025 at 10.30 A.M. Three fore, you may appear before the Hon'ble our either personally or through your authorized counsel or other wise the matter will be adjudicated in due process of law.
(BY ORDER OF THE COURT)
M.S. TEEGA.SATHYANARAYANA
Advocate
# 2-2-1125/110, New Nallakunta,
Hyderabad-36.
Call 8019110011

# ప్రతిభకు జే జే లు..!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కార్పొరేటర్ మందుముల రజితా పరమేశ్వర్ రెడ్డి ప్రజ్ఞాన్ హైస్కూల్ విద్యార్థి పదవతరగతి పరీక్షలో 589 మార్కులు సాధించిన విద్యార్థి మాస్టర్ వలిపే రామ్ చేతన్ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చారిటబుల్ ట్రస్ట్ వారి రూ. 25,000/- వేల రూపాయలు చెక్కును కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి చేతుల ద్వారా విద్యార్థికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ దుబ్బ లక్ష్మారెడ్డి కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి జెట్ట సుధాకర్, జనరల్ సెక్రటరీ గోనె ప్రభాకర్ రెడ్డి సంస్థ సభ్యులు మేకల రాంచందర్ రెడ్డి, మేకల రంగారెడ్డి, శామీర్ పేట ధర్మారెడ్డి, షేర్ నర్సింహా రెడ్డి సల్లా ప్రభాకర్ రెడ్డి మరియు ప్రజ్ఞాన్ పాఠశాల యాజమాన్యం, సిబ్బంది మరియు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

### మాజీ డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : యువకులు ఉద్యోగాల కోసం నిరీక్షిస్తూ సమయాన్ని వృధా చేసుకోకుండా స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని, ఉపాధి పొందడంతో పాటు మరో నలుగురికి జీవనోపాధి కల్పించిన వారవుతారని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శోభ కిరాణా, జెనెరల్ స్టోర్ ను నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం మాజీ డిప్యూటీ మేయర్ ను, నాయకులను నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంజునాథ్,191 ఎన్టీఆర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ రాజేష్, వైస్ ప్రెసిడెంట్ పవన్, జనరల్ సెక్రటరీ పగడాల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కె.వి మోహన్, మాజీ ప్రెసిడెంట్ కృష్ణ, కాలనీ వాసులు పూర్ణ, మల్లారెడ్డి, తిరుపతి, ప్రదీప్, మాధవ్ రావు, జితేందర్, రామ్ పర్వేష్, రవీందర్ రెడ్డి, సంపత్, బాలాజీ, రామ్, ఓం ప్రకాష్, బేతపూడి రాజు, మల్లేష్, రామ చారీ, కొండా బాబు,చారీ, స్వామి, బాల కోటయ్య, యజమానులు శోభ, ఉపేందర్, పవన్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నెల అన్న ప్రసాద వితరణ చేస్తున్నాం

### ముత్యాల కృష్ణ, ప్రేమ్ కుమార్



అమీర్ పేట,మేజర్ న్యూస్:అమ్మవారి అనుగ్రహంతో బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం వద్ద ప్రతి నెల అన్న ప్రసాద వితరణ చేస్తున్నామని ముత్యాల కృష్ణ, ప్రేమ్ కుమార్ తెలిపారు.అందులో భాగంగా శనివారం సుమారు 500ల మందికి అన్న ప్రసాదం పంపిణీ చేశారు.కార్యక్రమానికి దేవస్థానం మాజీ పాలక మండలి సభ్యులు పి.అశోక్ యాదవ్, ఎం.హనుమంత రావు ముఖ్య ఆహ్వానితులుగా హాజరైన వితరణ ప్రారంభించారు.ఈ సందర్భంగా కృష్ణ, ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి నెల చివరి శనివారం అన్నప్రసాదం పంపిణీ చేస్తున్నామన్నారు.తద్వారా అమ్మవారి ఆశీర్వాదాన్ని పొందుతున్నామని చెప్పారు. తమ సేవలో భాగమవుతున్న వారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వనం శ్రీనివాస్,పేపర్ మహేశ్ యాదవ్,ముత్యాల సాయినాథ్,ఎం.సురేశ్ తదితరులున్నారు.

## అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : వర్షాకాలం వచ్చిందంటే చాలు.. అనేక ఆరోగ్య సవాళ్లతో పాటు డ్రైనేజీ, వాగులు, చెరువులు, ఎలక్ట్రిక్ పోల్స్, వైర్లు, పురాతన భవనాల వద్దకు పిల్లలు వెళ్లకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంది. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ తల్లిదండ్రులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఇటీవల రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని, నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు తమకు ఎలాంటి విపత్తులు ఎదురైన అధికారులు లేదా స్థానిక నాయకులకు వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజల రక్షణే ధ్యేయమని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని తెలిపారు. ముఖ్యంగా పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

IN THE COURT OF THE III
JUNIOR CIVIL JUDGE: CITY
CIVIL COURT:
AT: HYDERABAD
O.S. No.2973 OF 2025
Between:
Smt.Kamal Jain & others ...Plaintiffs
AND
All Concerned & another ... Defendants
To,
ALL CONCERNED,
Whereas the above named plaintiffs has instituted the above case to declare the plaintiffS herein as the legal heirs of late. Sri. Dharam Chand Jain. Any person having any right, claim, title or interest of any nature whatsoever may appear in this court in person or by a pleader duly instructed on 25-08-2025 at 10:30 a.m. to answer the claim. Take notice that in default of the appearance on that day, the case will be heard and determined in absence.
//By Order of the Court//
M/s. S.K BANG & Co.,
SURESH KUMAR BANG
SANCHIT KUMAR BANG
SHOBIT KUMAR BANG
ABHISHEK BALDWA
NAVRATAN YADAV
Advocates
Unit No.C-405 & 406, 4th Floor, Upasana, Ahuja Estate, 4-1-970, Abids, Hyderabad.
Ph.9246224332

IN THE COURT OF THE HON'BLE X
JUNIOR CIVIL JUDGE, CITY CIVIL
COURT AT HYDERABAD
O.S.No. 2861OF 2025
BETWEEN:
1. Sri Varun Kumar Singh Thakur s/o late Manik Prabhu Singh aged about 33 years Occ: employee R/o 1-8-724/202 Vegetable Market, Nallakunta Musheerabad Hyderabad 500044. 2. Smt. Varsha Singh Thakur D/o late Manik Prabhu Singh w/o Takur Jagjeeth Singh aged 29 years Occ: employee R/o 1-8-724/202 Vegetable Market, Nallakunta Musheerabad Hyderabad 500044. ...Plaintiffs
A n d
1. All concerned.
2. The Tahsildar/Mandal Revenue Officer, Musheerabad Mandal, Hyderabad District.
To,
All concerned ...Defendants
Please take notice that the above plaintiffs ( son and daughter) herein has filed a suit for declaring the plaintiffs as legal heir of LATE Smt. Thakur Saraswathi Singh W/o LATE Manik Prabhu Singhinstituted against all concerned the court hereby summoned all concerned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 14thday of August, 2025 at 10:30 O' clock in the forenoon to answer the claim, and further your all are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence;
Take notice that in default of your appearance and to file written statement the suit will be heard and determined in your absence.
///By order of the Hon'ble Court///
P N Praveen Kumar,B Mukesh Goud,M Gopal, M Chandrashakeraiah
G Srinivas Yadav, Juslex Lawfirm, Advocates Office at # H No.7-1-277/336-70/C, Sanjeev Reddy Nagar Colony, Hyderabad-500 038. TS.
Cell: 9848949008,

సూర్య
www.suryaa.com
ఆదివారం
27 జూలై 2025

# మౌలాలిలో పారిశుద్ధ్య కార్మికులకు సేఫ్టీ కిట్ పంపిణీ

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. ఆదివారం మల్కాజిగిరి శానిటేషన్ అధికారి శ్రీనివాస్ పర్యవేక్షణలో మౌలాలి డివిజన్ పరిధిలోని సంతోషిమానగర్ కమ్యూనిటీ హాల్ లో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సిబ్బం దికి అందజేసిన రక్షణ కిట్స్ ను కార్పొరేటర్ చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాలంలో పారిశుద్ధ్య కార్మికులకు ఈ కిట్లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. జీహెచ్ఎంసీ అందజేస్తున్న ఈ భద్రత కిట్ లను జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు.మన కాలనీలు, మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు, మనమందరం ఆరోగ్యంగా ఉండేందుకు తమ ప్రాణాలు ఫణంగా పెట్టి స్వచ్ఛ హైదరాబాద్ సాధనకు కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయ మన్నారు. ముఖ్యంగా కరోనా వంటి ఆపద సమయంలో పారిశుద్ధ్య కార్మికులు అందజేసి న సేవలు ఆమోఘమని, అలాంటి వారిని గౌరవంగా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఒక్కరోజు మన బస్తీ, మన కాలనీలకు రాకుంటే పరిస రాలు ఎంత అపరిశుభ్రంగా ఉంటాయో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఇది గమనిం చి, ఇళ్ళలోని చెత్తను నాలాలలో, రోడ్లపైన, ఖాళీ స్థలాలలో పారవేయకుండా, పరిసరాల పరిశుభ్రతకు పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న కృషిని గుర్తించి ప్రతి ఒక్కరూ వారికి సహక రించాలని కార్పొరేటర్ సునీత శేఖర్ యాద వ్ సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీ, అంజమ్మ, కిష్టమ్మ, అజయ్, రాజ్యలక్ష్మి, మనీ షా, వెంకటేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

# వీఎన్ఆర్ విజెఐఈటిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రగతినగర్ లోని వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో 2024-25 విద్యాసంవత్సరం పట్టభద్రులు కానున్న విద్యార్థులకు శనివారం గ్రాడ్యుయేషన్ డే జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా డీఆర్డిఓ లోని క్షిపణులు వ్యూహాత్మక వ్యవస్థల ముఖ్య సంచాలకులు డా. యు. రాజా బాబు, అనంత్ టెక్నాలజీస్ వ్యవస్థాపక ఛైర్మన్, ఎండి డా.సుబ్బారావు పావులూరి, ఐఐటి హైదరాబాద్ లోని డిఐఎ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సంచాలకులు డా. జి. రామగురు, ఎఎస్ఐపి టెక్నాలజీస్ ఎమ్ఎ, సిఇఓ వెంకట సింహాద్రిలు పాల్గొనగా విజ్ఞానజ్యోతి సంస్థ అధ్యక్షులు దగ్గుబాటి సురేశ్బాబు, ప్రధాన కార్యదర్శి కోడె దుర్గాప్రసాద్, తదితరులు కూడా విచ్చేసారు. 2024%-%25 విద్యా సంవత్సరానికి గాను బి.టెక్. పట్టాను పొందే అర్హతను సాధించిన సుమారు 1700 మంది విద్యార్థులలో సుమారు 1000 మంది విద్యార్థులతో పాటుగా కళాశాలలో తమ విద్య, పరిశోధన పూర్తి చేసిన 2 ఎమ్.టెక్. విద్యార్థులు, 4 పిహెచ్.డి. విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఇదే సందర్భంగా వైవిధ్యమైన ప్రతిభను గుర్తిస్తూ 33 మంది విద్యార్థులకు బంగారు పతకాలను అందజేసారు. ఈ సందర్భంగా కాబోయే పట్టభద్రులను ఉద్దేశించి అతిథులు ప్రసంగించారు. డా. రాజాబాబు మాట్లాడుతూ నవకల్పన, సృజన ఎంతో ముఖ్యమని, అవి తరగతిగదుల్లో నేర్చుకునే విషయాలు కాదు కనుక పరిశీలన ద్వారా నేర్చుకోవాలని సూచించారు. డా. సుబ్బారావు పావులూరి మాట్లాడుతూ ఏదో ఒక ఉద్యోగం తెచ్చుకుని పేరుకి మాత్రమే ఇంజినీర్లుగా ఉండిపోకుండా సమస్యలను పరిష్కరించే అసలైన ఇంజినీర్లు కావాలని ఆకాక్షించారు. విద్యార్థులందరికీ ఎదిగే అవకా శాలు పుష్కలంగా ఉన్నాయని, పట్టభద్రులు



ఉత్సుకత, స్థితప్రజ్ఞత, సృజనాత్మకత, అణకువ అలవరచుకోవాలని పిలుపినిచ్చారు. జీవితమంటే కేవలం పని, సంపాదన కారాదని సలహా యిస్తూ తమకు నచ్చిన వ్యాపకంతో జీవితాన్ని సంతులనం చేసుకోవాలని పట్టభద్రులకు ఉద్బోధించారు. విజ్ఞానజ్యోతి సంస్థ తరఫున అధ్యక్షులు దగ్గుబాటి సురేశ్బాబు, ప్రధాన కార్యదర్శి కోడె దుర్గాప్రసాద్, కళాశాల తరఫున ప్రధానాధ్యాపకులు ఆచార్య డా. సి.డి.




నాయుడు తమ ప్రసంగాలలో పట్టభద్రులవుతున్న విద్యార్థుల పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ నేటి అతిథులు సాధించిన విజయాల నుంచి అందరమూ ప్రేరణ పొంది జీవితంలో ఉన్నతశిఖరాలను చేరుకోవాలని అభిలషించారు. బహుముఖప్రజ్ఞను ప్రదర్శించిన విద్యార్థిగా కుమారి దాట్ల లక్ష్మీ త్రిశిత, చదువులో కళాశాల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన చిరంజీవి మేడిసెట్టి విశ్వనాథ్ ఆనంద్ తమ ఆనందాన్ని పంచుకుని ప్రసంగించగా, కళాశాలలోని పరీక్షల విభాగ నియంత్రణాధిపతి ఆచార్య డా. ఎమ్. రాజశేఖర్ పట్టభద్రులు కానున్న విద్యార్థులందరి చేత భారతీయ విలువలకు కట్టుబడి ఉంటూ సమాజహితమే ధ్యేయంగా, పర్యావరణహిత మార్గాల్లో పాటుపడతూ దేశాభివృద్ధికి దోహదం చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. బంగారు పతకాలు పొందిన విద్యార్థుల కుటుంబ సభ్యులు, కళాశాలలోని వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మియాపూర్ డివిజన్‌లో దశల వారీగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి : కార్పొరేటర్ ఉప్పలపాటి



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజీ, రోడ్డు,విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ ఉప్పలపాటిని కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గాంధీ సహకారంతో దశల వారీగా మియాపూర్ డివిజన్ ను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి పనులు ముమ్మర ంగా సాగుతున్నాయి డివిజన్ ప్రజలకు అందుబా టులో ఉంటూ మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని,అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువ స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషోర్,రా మరాజు,హరికృష్ణ,రామిరెడ్డి,నాగరాజు, రమణ రెడ్డి, కృష్ణ కుమార్, ఈశ్వరయ్య, జనీభాష,సచిన్ కుమా ర్,రఘు రామరాజు,వెంకట్, వేణు,ఎన్ నాగరాజు, అమర్,శ్రీనివాస్, వరలక్ష్మీ,కృష్ణ మూర్తి,ఫ్రాన్సిస్ రెడ్డి,గోపాల్ రెడ్డి,అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ఒడిషాలోని భువనేశ్వర్ లో నిర్వహించిన 'నేషనల్ వర్క్ షాప్ ఆన్ ట్రాన్స్ ఫార్మింగ్ కోర్ శానిటేషన్ వర్క్: సేఫ్టీ, డిగ్నిటీ అండ్ ఇన్క్లూజన్' అనే జాతీయ శిక్షణా కార్యక్రమంలో.. జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్ పాల్గొన్నారు. ఈ వర్క్ షాప్ ను ఒడిషా రాష్ట్ర గృహ నిర్మాణం, పట్టణాభివృద్ధి శాఖ సంయుక్తంగా.. అర్బన్ మేనేజ్మెంట్ సెంటర్ సహకారంతో నిర్వహించింది. పారిశుద్ధ్య పనుల్లో భద్రత, గౌరవంతోపాటు సమానత కల్పించే దిశగా మార్పులను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా హైదరాబాద్ నగరంలో జలమండలి చేపడుతున్న యాంత్రిక సీవరేజ్ లైన్ల నిర్వహణ విధానాలు, పారిశు ద్ధ్య సిబ్బందికి అందజేస్తున్న భద్రతా పరికరాల గురించి ఈడీ ప్రస్తావించారు. అలాగే, సిబ్బంది భద్రత కోసం తీసుకుంటున్న జాగ్రత్తలు, వారి మనోభావాలకు గౌరవం ఇచ్చే విధంగా చేపట్టిన చర్యలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంతో.. పారిశుద్ధ్య కార్మికులకు గౌరవభరిత జీవనోపాధిని కల్పించడం, అలాగే దేశం నుండి మానవ మల శుభ్రపరిచే వ్యవస్థను పూర్తిగా నిర్మూలించే దిశగా ముందడుగు పడాలని ముఖ్య ఉద్దేశంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## నేడు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌కు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ స్మారక పురస్కారం

**రవీంద్రభారతిలో నేడు తెలంగాణ సన్మాన్ పురస్కారాల ప్రధానోత్సవం**

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 26 : ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ స్మారక పురస్కారాన్ని అందజేయనున్నట్లు తెలంగాణ కల్చరల్ ఫౌండేషన్ అధ్యక్షులు నారగౌని పురుషోత్తం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ కల్చరల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతిలో తెలంగాణ సన్మాన్ 2025 పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి తెలంగాణ బీసీ, రవాణా సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. తెలంగాణ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల విద్యాలయ సంస్థ జాయింట్ సెక్రెటరీ శ్యాం ప్రసాద్ లాల్ సభకు అధ్యక్షత వహిస్తారన్నారు. భాషాభివృద్ధి సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ , తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటిక్యాల పురుషోత్తంతో పాటు పలువురు పాల్గొంటారని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ స్మారక పురస్కారాన్ని అందజేస్తామని తెలిపారు .

## ఆకట్టుకున్న అన్విత రాణి కూచిపూడి అరంగేట్ర ప్రదర్శన







రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 26: అమెరికాలో స్థిరపడ్డ ప్రఖ్యాత నాట్య గురువు వింజమూరి సుజాత శిష్యురాలు అన్విత రాణి కూచిపూడి నాట్య రంగప్రవేశం రవీంద్ర భారతిలో నిర్వహించారు . ఎందరో మహానుభావులు, కట్టెదుర, గోవర్ధనగిరి, భామ ప్రవేశం, దశావతారం, అయిగిరి నందిని నృత్యంశాలపై అద్భుతంగా ప్రదర్శించి ఆహుతులను ఆకట్టుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీనటి లయ, ఐపీఎస్ అధికారిణి శిరీష రాఘవేంద్ర, తిరుమల బ్యాంక్ చైర్మన్ నంగనూరి చంద్రశేఖర్ పాల్గొని అన్వితరాణిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్వితరాణి చిన్నతనం నుంచే కళా రంగంపై మక్కువతో కూచిపూడి నృత్య రంగంలో రాణించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రదర్శనలు ప్రదర్శించాలని ఆకాంక్షించారు.

# భారతీయ సైనికుల శౌర్యం వెలకట్టలేనిది

## కార్గిల్ విజయోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ దురాక్రమాలను తిప్పి కొట్టిన భారతీయ సైనికుల శౌర్యం వెలకట్టలేనిదని ఛత్రినాక డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) సిహెచ్.చంద్రశేఖర్ అన్నారు. శనివారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఛత్రినాకలోని సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్లో కార్గిల్ విజయ్ దివస్ , ఆపరేషన్ సింధూర్ ను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఏసిపి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కార్గిల్ యుద్ధంలో దేశం కోసం పోరాడి అమరులైన వీర సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ ఘనమైన నివాళి అర్పించాలని ప్రజలను కోరారు. ఛత్రినాక ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వర ప్రసాద్ శర్మ మాట్లాడుతూ.. దేశ సరిహద్దుల్లో ఉండి, ప్రాణాలకు తెగించి శత్రువుల కుట్రలను తిప్పికొడుతూ రక్షణగా నిలుస్తున్న మన సైనికుల పోరాటం వర్ణించలేనిదని కీర్తించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హైదరా బాద్ నగర కన్వీనర్ కోటి ధర్మతేజ మాట్లాడుతూ, ఉగ్రవాద ముసుగులో కాశ్మీర్లోని కార్గిల్ ను ఆక్రమించిన పాకిస్తాన్ నుండి విడిపించడానికి యుద్ధం చేసి కార్గిలిన్ ను తిరిగి భారత వశం చేసిన సంకేతమే కార్గిల్ విజయ్ దివస్ అని అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ ఒక సందేశం పంపుతూ, కార్గిల్ విజయ్ దివస్ భారతీయ పౌరులలో దేశభక్తిని, జాతీయ స్ఫూర్తిని పెంపొందించడానికి ఒక అవకాశం గా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్ మల్లేష్, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ జి. వేణుగోపాల్,ఆరెకటిక సంఘం రాష్ట్ర నాయకులు బి సూర్య సీఎం గన్నాప్ స్కూల్ ఉపాధ్యాయులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు, అతిథులు,సంఘ సేవకులు జాతీయ జెండాలను చేతబట్టి అమరవీరుల అమరవీరులైన సైనికులకు అమర్ హై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించి ప్రజలను జాగృతి పరిచారు.

## బాలానగర్ సబ్ పరిధిలో ఎడతెరిపిలేని వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### బాలానగర్ సీఐ నర్సింహ రాజు



బాలానగర్ మేజర్ న్యూస్ : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ సబ్ డివిజన్ ప్రజలు రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు సూచించారు. మరో 48 గంటలు వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపినట్లు ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో వర్షాల కారణంగా ఎక్కడైనా వరదలు సంభవించే సమయంలో ప్రజలకు ఎల్లవేళలా సహాయ, సహకారాలు అందించడానికి బాలానగర్ పోలీస్ బృందం అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, కరెంట్ పోల్స్, మాన్ హోల్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఐ సూచించారు. ఈ మేరకు పౌర సమాజం అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం బాలానగర్ పిఎస్ నంబర్: 8712663209 కు కాల్ చేయవచ్చని, వెంటనే పోలీస్ యంత్రాంగం స్పందించి సహాయం అందిస్తుందని సీఐ నర్సింహా రాజు ప్రకటనలో వివరించారు. అంతేకాక సెక్టార్ %×% ఎస్ఐ వినోద్ - 8712554136, సెక్టార్ హాజీ మియా - 8712663384, సెక్టార్ %×××ద×ు% సరితా పటేల్ రెడ్డి - 8712663201, హైడ్రా కంట్రోల్ రూమ్ 040-29555500, 8712663209, 9000113667 %శీతో ప్రవ% ఐసీసీసీ కంట్రోల్ రూమ్ 8712674000 నెంబర్ లకు అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం సంప్రదించవచ్చని, బాలానగర్ పిఎస్ నందు ఏర్పాటు చేసిన నెంబర్ 24 గంటలు పనిచేస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సీఐ నర్సింహా రాజు మరోసారి విజ్ఞప్తి చేశారు.

# ముఖ్యమంత్రిపై కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటు

- విమర్శలు మాని నమ్ముకున్న ప్రజలకు న్యాయం చెయ్
- చెప్పుడు మాటలు వింటే కేసులు బి కోర్టులే ఆస్తిగా మిగులుతాయి
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి



కర్నన్ ఘాట్, మేజర్ న్యూస్ : హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన అసభ్య వ్యాఖ్యలను ఎల్కినగర్ నియో జకవర్గం కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో బాధ్యతగల ప్రజా ప్రతినిధిగా కొనసాగే అర్హత కౌశిక్ రెడ్డికి లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానం చిన్న పదవితో ప్రారంభమై ప్రజల నమ్మకంతో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ సీఎం స్థాయికి ఎదిగారు. ఆయన సాధన వెనుక మేధస్సు, పట్టుదల, ప్రజల ఆదరణ, కాంగ్రెస్ అధిష్ఠాన విశ్వాసం ఆయనను ఉన్నత శిఖరాలకు చేర్పించిందన్నారు. ఈ విజయాన్ని జీర్ణించుకోలేని కొందరు చెప్పుడు మాటలు విని తమ రాజకీయ భవిష్యత్తును తాకట్టు పెట్టే విధంగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. కేవలం పాలనను అస్థిరపరిచే విధంగా బిఆర్ఎస్ పార్టీ పెద్దల మాటలు విని విమర్శలకు పాల్పడుతున్నారు. టిఆర్ఎస్ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నమ్మిన తెలంగాణ ప్రజలను నట్టేట ముంచి ఫామ్ హౌస్ల మధ్యే ఎక్కువ కాలం గడిపిన విషయం విధితమే. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అతనితో పోల్చడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల మనిషి నీ , ప్రజలతో మమేకమై క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుంటూ పేదల సంక్షేమానికి కట్టుబడిన వ్యక్తిని పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డి చిల్లర విమర్శలు మానుకుని, మీ నియోజకవర్గమైన హుజురాబాద్ అభివృద్ధిపై దృష్టి పెట్టండని సూచించారు. నమ్ముకున్న ప్రజలకు ఓ ప్రజా ప్రతినిధిగా ప్రజల సమస్యలు, అవసరాలను ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కరించే విధంగా పనిచేయాలి తప్పా పనిగట్టుకొని విమర్శలు చేస్తూ కాలయాపన చేయడం తగదన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ మాటలు విని అనవసర విమర్శలు చేసి రాజకీయ ప్రాధాన్యత పొందాలనే ప్రయత్నం ప్రజలు ఒప్పుకునే స్థాయిలో ప్రజలు లేరని, క్షేత్రస్థాయిలో పని చేసే వాళ్లను ప్రజలు ఆదరించే రోజులున్నారు. నిజమైన ప్రజాప్రతినిధిగా వ్యవహరించి, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కాంగ్రెస్ నాయకుడిగా సలహా ఇస్తున్నానని పేర్కొన్నారు.

ఎన్ ఎండిసి కాలనీ వీధి నంబర్ 3 లో సీసీ రోడ్లు, త్రాగునీరు లో డ్రైనేజ్, ఫాగింగ్, పారిశుధ్ద సమస్యలను పరిష్కరించాలని కాలనీ వాసులు శనివారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ గౌడ్, సాయి కృష్ణ పరాశర్ , శరత్ కుమార్, వరలక్ష్మి, ఎంఎస్ నారాయణ,శ్రీనివాస్, వెంకట చారి, మోహన్ రావు, తేజ, తదితరులు పాల్గొన్నారు.
**-మల్కాజిగిరి, మేజర్ న్యూస్**



## హెపటైటిస్ ఇక వేచి చూడదు"

### వరల్డ్ హెపటైటిస్ పై అవగాహన అవసరం - డా. కావ్య దెందుకూరి




సోమాజిగూడ/మేజర్ న్యూస్: వరల్డ్ హెపటైటిస్ డే (జూలై 28) సందర్భంగా, గ్లోబల్ స్థాయిలో జరుపుకునే ఈ ప్రత్యేక డే లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా కోట్ల మందిని ప్రభావితం చేస్తున్న చాపకింద నీరులా ప్రమాదకరమైన లివర్ వ్యాధులైన వైరల్ హెపటైటిస్ ను గమనించి, నిర్ధారించే మరియు సమయానికి చికిత్స తీసుకోవాలన్న అత్యవసరతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని గ్లెనీగల్స్ హాస్పిటల్, లో లీడ్ ట్రాన్స్ప్లాంట్ హెపటాలజిస్ట్ మరియు లివర్ స్పెషలిస్ట్ అయిన డా. కావ్య తెలిపారు."హెపటైటిస్ చివరివరకు గుర్తించలేరు. ప్రపంచవ్యాప్తంగా 300 మిలియన్ల మందికి పైగా వైరల్ హెపటైటిస్తో బాధపడుతున్నారు. చాలా మంది దీని గురించి తెలియకపోవడం వల్ల ఇది సిరోసిస్, లివర్ ఫెయిల్యూర్ లేదా లివర్ క్యాన్సర్కు దారి తీస్తుంది. భారతదేశంలో హెపటైటిస్ %దీ% మరియు %జ% లు క్రానిక్ లివర్ డిసీజుల ప్రధాన కారణాలు అని డా. కావ్య అన్నారు.ఈ సంవత్సరం గ్లోబల్ థీమ్ Hepatitis Can%µ%t Wait (హెపటైటిస్ ఇక వేచి చూడదు) అని పేర్కొంటూ, వెంటనే చర్య తీసుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది. స్క్రీనింగ్, వ్యాక్సినేషన్ లేదా ట్రీట్మెంట్లో ఏ చిన్న ఆలస్యం అయినా లివర్ను గణనీయంగా దెబ్బతీసే ప్రమాదం లేదా ప్రాణాపాయ పరిస్థితికి దారి తీస్తుంది. నిర్దిష్ట కారణం లేని అలసట, ఆకలి కోల్పోవడం లేదా లివర్ ఫంక్షన్ టెస్టులలో అసాధారణ ఫలితాలు ఉన్నవారు, డయాబెటిస్, %×ు% డ్రగ్ వినియోగం ఉన్నవారు, అసురక్షిత లైంగిక సంబంధాలు కలిగినవారు, 2001కి ముందు రక్త బదిలీ పొందినవారు, హెపటైటిస్ బీ/సీ ఉన్నవారితో కాంటాక్ట్లో ఉన్నవారు %-% వీరంతా స్క్రీనింగ్ చేయించుకోవాలి. "సాధారణ రక్త పరీక్షతో వైరస్ను గుర్తించవచ్చు. హెపటైటిస్ %దీ% వ్యాక్సిన్తో నివారించగలిగే వ్యాధి. హెపటైటిస్ %జ%కి ప్రస్తుతం చిన్న పిల్స్తో పూర్తి చికిత్స అందుబాటులో ఉంది. మన లివర్ కేవలం ఆల్కహాల్ డిటాక్స్ చేయడానికే కాదు %-% ఇది హార్మోన్లు, ఇమ్యూనిటీ, మెటబాలిజం మరియు భావోద్వేగాలను కూడా నియంత్రిస్తుంది. కాబట్టి దీన్ని జాగ్రత్తగా సంరక్షించాలి అని డా. కావ్య తెలిపారు. గ్లేనీగిల్స్ హాస్పిటల్లో ఉచిత లివర్ ఆరోగ్య శిబిరం వరల్డ్ హెపటైటిస్ డే సందర్భంగా గ్లేనీగల్స్ హాస్పిటల్, వారు లకిడి కపూల్ లో (సోమవారం), ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించనుంది. ఈ శిబిరంలో ఉచితంగా అందించబడే సేవలు: ఉచిత డాక్టర్ కన్సల్టేషన్, ఫైబ్రో స్కాన్ (లివర్ ఆరోగ్య పరీక్ష), బీపీ చెక్, %+=దీూ% (షుగర్ టెస్ట్), హెపటైటిస్ %దీ ఒ జ% స్క్రీనింగ్ పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.

## దోమల వ్యాప్తి లేకుండా.



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు, బస్తీల్లో వర్షపు నీరు, బురద చేరి దోమలు వృద్ధి చెంది ప్రజలకు హా ని కారక రోగాలు రాకుండా ఉండేందుకు. ఎంటమోలజీ సిబ్బంది మోస్కిటో ఫాగ్ స్ప్రే చేయాలని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కు మార్ ఆదేశించారు. శనివారం ఎంటమోలజీ ద్వారా ఫాగ్ స్ప్రేలి వెహికల్ సిబ్బ ందికి డివిజన్ లోని అధికంగా దోమలు వుండే అశోక్ నగర్ నాలా పరివా హక బస్తీలు మరియు పలు చోట్ల నుండి తమకు అందిన ఫిర్యాదు మేరకు మస్కి టో ఫాగ్ స్ప్రే చేయాలని, సిబ్బంది చేసే ఫాగ్ స్ప్రే ను కార్పొరేటర్ ఆదేశించారు.



మౌలాలి డివిజన్ పరిధిలోని ఎం జె కాలనీలో శనివారం కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ పర్యటించారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆమె తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ చౌదరి, శాంతారావు, సాయిబాబా, దేవేందర్ జి, పాష పాల్గొన్నారు. **-మల్కాజిగిరి, మేజర్ న్యూస్**

# 'పోతరాజు పిల్లి శ్రీరాములు యాదవ్‌కు ఘన సన్మానం'

● తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి జీవం పోస్తున్న శ్రీరాములు యాదవ్ ● శ్రీరాములుయాదవ్‌కు పింఛన్ ఇవ్వాలి: శివకుమార్ యాదవ్



కీ॥శే॥ శ్రీ పిల్లి చిత్తయ్య యాదవ్ & శ్రీమతి లక్ష్మమ్మ యాదవ్ (పహిల్వాన్)

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ పరిధి లోని పాత మల్కాజిగిరిలో గల అతి పురాతనమైన ఉజ్జయని మహంకాళి ఆలయ బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసిన సందర్భంగా పోతరాజు పిల్లి శ్రీరాములు యాదవ్‌ను స్థానికులు ఘనంగా సన్మానించారు. మౌలాలి జెడ్ టీవీఎస్ చౌరస్తాలోని లక్ష్మీ గణపతి దేవా లయం ఛైర్మన్ గా, మౌలాలి హనుమాన్ నగ ర్ నల్లపోచమ్మ దేవాలయం కమిటీ ఛైర్మన్ గా ఆయన వ్యవహరించారు. మల్కాజిగిరికి చెందిన పిల్లి చిత్తయ్య, పిల్లి లక్ష్మమ్మల ద్వితీ య కుమారుడు పిల్లి శ్రీరాములు యాదవ్. అప్పట్లో వీరింటి నుంచే అమ్మవారి 'ఘట్టం' ఊరేగింపు ప్రారంభమయ్యేది. అంతే గాకుం డా శ్రీరాములుయాదవ్, అమ్మ



పిల్లి లక్ష్మమ్మ సుమారు 75 ఏళ్ళ పాటు పాత మల్కాజిగిరి లోని ఉజ్జయని మహంకాళి అమ్మవారి ఆల యం వద్ద శివసత్తులు విని పిస్తూ అమ్మవారి సేవలో పునీతమైనారు. ఇదే స్ఫూర్తిగా తీసు కున్న శ్రీరాములుయాదవ్ తన 5 వ యేట నుంచే అమ్మవారి ఆలయం వద్ద బోనాల ఉత్సవాలలో పోతురాజు వేషాధారణతో విన్యాసాలు చేస్తూ ఆకట్టుకుంటున్నాడు. ఆనాటి నుండి నేటి వరకూ ఆయన పోతు రాజు వేష ధారణతో మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాన్ని బావితరాల వారికి తెలియజేయాలన్న తపనతో ముందు కు వెళుతున్నారు. నేటికీ ఆయన 61 సంవ త్సరాలు పూర్తి చేసుకుంటున్నారు. ఈ

సందర్భంగా స్థానికులు శివకుమార్ యాద వ్, సునీల్ యాదవ్ తదితరులు ఆయనను వేర్వేరుగా కలిసి పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా శివకుమార్ యాదవ్ మాట్లా డుతూ.. తెలం గాణ సంస్కృతి, ప్రతీకైన బోనాల ఉత్సవాల లో మన సంప్రదాయానికి జీవం పోస్తూ శ్రీరా ములుయాదవ్ పోతురాజు వేషాధారణతో ఆ నాటి నుంచి నేటి వరకూ బోనాల ఉత్సవా లలో అమ్మవారి ఆలయం వద్ద నృత్యం చేస్తూ భక్తులను ఆకట్టుకుంటున్నాడని తెలి పారు. గత 55 ఏండ్లుగా నిర్విరామంగా సేవ లందిస్తున్న శ్రీ రాములుయాదవ్ వంటి కళా కారులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్స హించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఆయనను సాంస్కృతిక కళాకారుడిగా గుర్తించి 'పింఛన్' మంజూరు చేసి, గౌరవ పురస్కారం అందజే యాలని కోరారు. సన్మాన గ్రహీత, పోతురా జు శ్రీరాములుయాదవ్ మాట్లాడుతూ.. మల్కాజిగిరిలోనే కాకుండా మౌలాలి తదితర ప్రాంతాల్లో అమ్మవారి బోనాల ఉత్సవాలలో ప్రతి యేటా



తాను పాలు పంచుకుంటున్నా నని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్ర దాయానుసారంగా బోనాల పండుగలో పోతురాజు వేషధారణతో భక్తులను, స్థానిక ప్రజలను ఆకట్టుకుని, అనేక మంది చేత ప్రశంసలు అందుకున్నానని అదే తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. గత 55 ఏండ్లుగా పోతరాజుగా చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం తన లాంటి కళాకా రులను మరింత ప్రోత్సహించి ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కోరారు. తనను సన్మానించిన స్థానికులకు శ్రీరాములుయా దవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బోనాల పండుగను శాంతియుతంగా జరుపుకోండి: పోతుల ఉమామహేశ్వరీ వినోద్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆదివారం మౌలాలి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో జరగబోయే శ్రావణమాసం బోనాల పండుగ ను శాంతియుతంగా జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్, కంటెస్టెడ్ కార్పొరే టర్ పోతుల ఉమామహేశ్వరీయాదవ్ అన్నా రు. హనుమాన్ నగర్ లోని నల్లపోచమ్మ దేవాలయంలో ఆదివారం బోనాల జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారని వారు తెలిపారు. సికింద్రాబాద్ , మల్కాజిగిరి బోనాల తరువాత మౌలాలి హనుమాన్ నగర్ లోని రెండు ప్రాంతాల్లోని అమ్మవారి దేవాలయాలలో జరుపుకునే బోనాల ఉత్స వాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. అమ్మవారిని దర్శించుకోవడానికి మౌలాలి నుంచే కాకుండా మల్కాజిగిరి సర్కిల్ లోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు, వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. ప్రతి సంవత్స రం మాదిరిగానే ఈసారి కూడా అత్యంత వైభవంగా బోనాల ఉత్సవాలను నిర్వహిస్తా మన్నారు. ఈ సందర్భంగా భక్తులకు, మౌలాలి డివిజన్ ప్రజలకు వారు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు

## సనాతన సంప్రదాయ గంగపుత్రుల కులవృత్తి రక్షణకు ప్రత్యేక చట్టం అవసరం: సోమాజీగూడలో గంగపుత్ర చైతన్య సమితి డిమాండ్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: సనాతన సంప్రదాయ మత్స్యకారులైన గంగపుత్రుల కులవృత్తిని రక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం రూపొందించాలి అని గంగపుత్ర చైతన్య సమితి డిమాండ్ చేసింది. సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకర్ల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో అక్రమంగా జారీ చేసిన జీవో నెంబర్ 6/2016, జీవో నెంబర్ 4/2022 లను ప్రస్తావిస్తూ, బెస్త, గూండ్ల, గంగపుత్రుల మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల్లో ఇతర కులాలను చేర్చడాన్ని వ్యతిరేకించారు. ఈ వివాదంపై హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలవడంతో, 2024లో హైకోర్టు సూచనలతో ప్రభుత్వం ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేసింది. అయితే, ఆ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా పర్యటించకుండానే, ఎటువంటి గ్రౌండ్ రిపోర్ట్ లేకుండా, కేవలం పాత జీవోల ఆధారంగా తప్పుదారి పట్టించే నివేదిక సమర్పించిందని మంగిళిపల్లి శంకర్ ఆరోపించారు. "ఇది ప్రభుత్వాన్ని, హైకోర్టును తప్పుదారి పట్టించడమే కాకుండా, గంగపుత్రుల కులవృత్తిని పూర్తిగా దోపిడీ చేయాలనే కుట్ర," అని విమర్శించారు. మెమో నెంబర్: 140/%జు%2/2021పై తీవ్ర వ్యతిరేకత 2025 జూలై 26న మత్స్యశాఖ విడుదల చేసిన మెమో నెం. 140/%జు%2/2021 పై తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. ఈ మెమో ద్వారా పెండింగ్‌లో ఉన్న సభ్యత్వ దరఖాస్తులను తక్షణమే



క్లియర్ చేయాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేయడాన్ని గంగపుత్ర సంఘాలు తీవ్రంగా తప్పుబట్టాయి. ఇది గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సమర్థించడమే కాకుండా, అవినీతి చర్యలకు కొత్త గేటు తీయడమేనని పేర్కొన్నారు ."ఒక్క మెమో రావణకాష్టం రగులబోస్తుంది" %-% గంగపుత్రుల హెచ్చరిక ఈ మెమో అమలవుతుంటే గంగపుత్రులు, ముదిరాజ్‌ల మధ్య తీవ్ర సంఘర్షణలు ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. "బీసీల్లో గంగపుత్రులు%-%ముదిరాజ్‌లు ఇప్పటికే ప్రత్యర్థులుగా మారిపోయారు. ఇప్పుడు ఈ మెమో అమలైతే రాష్ట్రంలో సామాజిక శాంతి భంగం కలగొచ్చు," అని సమితి నేతలు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రికి విజ్ఞప్తి సమితి నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఉద్దేశిస్తూ, ఆయనకు మత్స్యకారుల వృత్తులపై స్పష్టమైన అవగాహన ఉన్నదని గుర్తు చేశారు. "బెస్త, గూండ్ల, గంగపుత్రులే సంప్రదాయ మత్స్యకారులు. ఎలాంటి రాజకీయ అవసరాలు లేకుండా వారి వృత్తిని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే," అని మంగిళిపల్లి శంకర్ అన్నారు. నాయకుల ప్రధాన డిమాండ్లు జారీ చేసిన మెమోను తక్షణమే ఉపసంహరించాలి జీవో 98ను సవరిస్తూ ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలి గత 10 సంవత్సరాల్లో మత్స్యశాఖ చేసిన 2 లక్షల సభ్యత్వాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి గంగపుత్ర కార్పొరేషన్‌కు ఛైర్మన్‌ను వెంటనే నియమించి, తగిన నిధులు కేటాయించాలి మత్స్యశాఖ అధికారుల అక్రమ చర్యలను నిర్బంధించాలి ఈ కార్యక్రమంలో గంగపుత్ర చైతన్య సమితి ప్రధాన కార్యదర్శి కైరంకొండ నర్సింగ్ గంగపుత్ర, స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ పూస సత్యనారాయణ గంగపుత్ర, కార్యదర్శులు ఎర్రబోయిన ప్రవీణ్, కుంట ప్రవీణ్, దువ్వల శ్రీకాంత్, పారుపల్లి సంతోష్, పూస రవి, సింగారం రవీందర్, శివ, చుక్కల సత్యనారాయణ, గాలి సత్యనారాయణ, విజయ్ గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు.

## నేరేడ్ మెట్ పోలీసులకు సన్మానం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బోనాల పండుగ ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకునే విధంగా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేసిన నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్ ను వారి సిబ్బందికి మల్కాజిగిరి అఖిల పక్షం పార్టీల నాయకుల ఆధ్వర్యంలో సన్మానం చేసి ధన్యవాదాలు తెలిపారు.


## 96వ అవార్డు సాధించిన 'రాగరంజని' భరతనాట్యగురువు !



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : భరత నాట్యగురువు రాగనాట్యాలయ డైరెక్టర్ రాగరంజని 96వ అవార్డును సాధించారు. ఎన్‌డీసీఏ-నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమీ, బింగి బాలరాజ్ గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బింగినరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో నేషనల్ అవార్డుల ప్రదానం జరిగింది. గానం, నృత్యంలో రాగరంజని 96వ అవార్డును అందుకున్నారు. 100 అవార్డులు తీసుకోవాలనే లక్ష్యానికి తాను దగ్గర కావడం ఆనందంగా ఉందని రాగరంజని పేర్కొన్నారు. ప్రతి అవార్డు వేడుకలో నాట్యమో ,పాటోపాడటం ఆనవాయితీఈమెకు ఈ వేడుకలో ఓ మధురమైన సినిమాపాటను పాడి అలరించారు. సముద్రాల వే ణుగోపాలచారి కేంద్ర మాజీ మంత్రి,జస్మత్‌బాయ్ పటేల్,మాజీ జస్టిస్ బూర్గుల మధుసూదన్,మయూరి రాధ ఈ వేడుకలో పాల్గొన్నారు.

## వెనుకబడిన తరగతుల విద్యార్థులకు న్యాయం చేయండి

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ మరియు డెంటల్ సీట్ల కేటాయింపులో వెనుకబడిన తరగతులకు అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తూ, తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ ముఖ్యమంత్రి కి లేఖ రాసింది. విద్యా వ్యవస్థలో సమానత్వాన్ని తీసుకురావాలని, రిజర్వేషన్ల నిబంధనలను సవరిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని కోరింది. తెలంగాణ ప్రభుత్వం 2017లో జారీ చేసిన జి.ఓ. నం. 27లోని 7వ నిబంధనలోని కొన్ని ఉపనియమాల వల్ల మెరిట్ రిజర్వ్ కేటగిరీ అభ్యర్థి ఖాళీ చేసిన సీటు అదే కేటగిరీ అభ్యర్థికి ఇవ్వకపోతే, ఆ అవకాశాలు ఓపెన్ కేటగిరీకి వెళ్లిపోతున్నాయని, దీనివల్ల వెనుకబడిన తరగతుల విద్యార్థులకు నష్టం జరుగుతోందని జస్టిస్ వి. ఈశ్వరయ్య గారు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పులను ఉదహరిస్తూ, ఇది సామాజిక న్యాయానికి విరుద్ధమని హితవు పలికారు. ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే సవరణలు చేసి, ప్రతి సంవత్సరం దాదాపు 200 మందికి పైగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు మేలు జరిగేలా చర్యలు తీసుకుందని కమిషన్ వెల్లడించింది. 2005 నుంచి 2013 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ ఇదే విధానం అమలులో ఉందని వివరించింది. కమిషన్ ప్రధానంగా ప్రస్తుత నిబంధనల పునఃసమీక్ష అవసరాన్ని నొక్కి చెబుతూ, ఎం ఆర్ సి ద్వారా ఏర్పడే ఖాళీలను అదే రిజర్వ్ కేటగిరీ అభ్యర్థులతోనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని స్పష్టంగా కోరింది. ఇది సామాజిక న్యాయ సూత్రాలకు అనుగుణంగా ఉంటుందని పేర్కొంది. వెనుకబడిన తరగతుల విద్యార్థులకు విద్యా అవకాశాలను సమర్థంగా కల్పించే దిశగా ప్రభుత్వం తక్షణ, సమగ్ర చర్యలు తీసుకోవాలని కమిషన్ విజ్ఞప్తి చేసింది.



G. NIRANJAN M.Com, LL.B
Chairman
Telangana Commission For Backward Classes

# 6-2-915, 4th Floor, Rear Block, HMWS&SB Building Premises, Khairatabad, Hyderabad - 500 004.
Phone : 040-2339 5675
Mobile : +91 98492 00860
E-mail : chairman.tgcbc@gmail.com tgcbc2024@gmail.com

D.O.Letter No. 44/Chairman/2025, Dt. 26.07.2025

Dear Sir

Sub: TGCBC – Representation of Justice V. Eswaraiah and (8) others requesting for amendment to Rule 7 viii & ix of G.O.Ms.No.27, dated.10.04.2017 of Govt of Telangana, Health, Medical & Family Welfare (C1) Department – Regarding.

Ref : 1. Representation of Justice V. Eswaraiah and (8) others, dated.01.03.2025.

I invite your kind attention to the reference cited wherein this Commission received a representation from Justice V. Eswaraiah, Former Acting Chief Justice, High Court of AP and Former Chairperson NCBC, Govt of India, and (8) others requesting for amending Rule 7 viii & ix of G.O.Ms.No.27, dated.10.04.2017 of Govt of Telangana, Health, Medical & Family Welfare (C1) Department, citing various judgements of the Hon'ble Supreme Court of India, to protect the interests of the Backward Classes students in Medical & Dental PG admissions.

Justice V. Eswaraiah has also brought to the notice of this Commission that the Government of Andhra Pradesh is already implementing this Rule, benefitting more than 200 students. He has further stated that the combined State of Andhra Pradesh implemented this rule from 2005 to 2013 which was later amended to the disadvantage of the Backward Classes. Hence, he has requested to amend the said rule suitably so that the seat vacated by a Meritorious Reserved Candidate (MRC) is filled with candidate of the same reserved category in order of merit.

In view of the above, the Commission strongly feels that there is a need for detailed examination of the matter and change the rules that are against the interests of the Backward Classes.

Therefore, I request you to kindly cause detailed enquiry into the matter and take suitable action as deemed fit in the interest of the Backward Classes in the State.

With Regards

Yours Sincerely,

(G. Niranjan)

To
Sri Anumula Revanth Reddy garu,
Hon'ble Chief Minister,
Government of Telangana.
Secretariat, Hyderabad.

# బలరాంనగర్‌లో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని బలరాంనగర్ లో 28 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్ట బోయే సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను శనివారం కార్పొరేటర్ శ్రవణ్, అధికారులు, స్థానికులతో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలను, మురి కి వాడలపై ప్రత్యేక దృష్టి సారించి, అవసర మైన నిధులు తీసుకుని వచ్చి అభివృద్ధి చేస్తున్నానని తెలిపారు. అందరి సహకారం తో మల్కాజిగిరి డివిజన్ ను మరింత అభి వృద్ధి పథంలోకి తీసుకుని వెళుతున్నానని చెప్పారు. గత ఎన్నో సంవత్సరాలుగా అపరి ష్కృతంగా ఉన్న సమస్యలను తాను పరిష్క రించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తు న్నారని కార్పొరేటర్ శ్రవణ్ తెలిపారు. వర్షాలు తగ్గగానే పూర్తి స్థాయిలో అన్ని కాలనీలలో అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తామని ఈ సందర్భంగా అధికారులు వెల్ల డించారు. ఈ కార్యక్రమంలో ఏఈ నవీన్, రమేష్ బాలమణి కాలనీ వాసులు సూరజ్ సింగ్, సతీష్, విజయ్ సింగ్, శ్రీనివాస్ రెడ్డి, అడ్వకేట్ కుమార్, గోపాల్ సింగ్, ఎస్ పీ రాజ్ , రఘువీర్ సింగ్, మణికుమార్, సుజాత, సక్కుబాయి, శ్రీనివాస్, నందుయాదవ్, ముర ళీ గౌడ్, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

# నేడు హనుమాన్ నగర్‌లో బోనాల ఉత్సవాలు

- ముస్తాబైన నల్ల పోచమ్మ అమ్మవారి దేవాలయం
- భక్తులకు బోనాల పండుగ శుభాకాంక్షలు : మేకల మోహన్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి హనుమాన్ నగర్ లోని నల్లపోచమ్మ దేవా లయం బోనాల ఉత్సవాలు ఈ నెల 27 వ తేదిన అంగరంగ వైభవంగా జరుగనున్నా యి. హనుమాన్ నగర్ లోని నల్ల పోచమ్మ ఆలయం, అదే విధంగా జెడ్ టీ ఎస్ గ్రౌండ్ వెనుక భాగంలోని అమ్మవారి ఆలయంలో బోనాల ఉత్సవాలకు ముస్తాబైనాయి. ప్రతి సంవత్సరం మాదరిగానే ఈ ఏడాది కూడా బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేం దుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షుడు మేకల మోహన్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భారీ వర్షాలు, భక్తుల



రద్దీపై ప్రత్యేక దృష్టి సారించి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు సన్నహాలు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రంగులు, లైటింగ్ తో డెకరేషన్ పూర్తి చేశామన్నారు. 27 వ తేదీన తెల్లవారుజామున నూతన వస్త్ర అలంకరణ,అమ్మవారి అర్చనలు, భక్తులచే బోనాల సమర్పణ ప్రారంభమవుతుందని చెప్పారు. సాయంత్రం ఫలహారం బండి ఊరే గింపు ఉంటుందని ఆయన తెలియజేశారు. 28 వ తేదీ సోమవారం రోజున దేవాలయం 40 వ వార్షికోత్సవం పురస్కరించుకుని ప్రత్యే కంగా హెూమం కార్యక్రమం నిర్వహించ నున్న ట్లు మేకల మోహన్ యాదవ్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు

## కార్గిల్ దివస్ సందర్భంగా జూబ్లీహిల్స్‌లో మహిళా మోర్చా ఆధ్వర్యంలో వీరజవాన్లకు సన్మానం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు జూలై 26, కార్గిల్ విజయం దినోత్సవం సందర్భంగా జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకకు మహిళా మోర్చా ప్రత్యేక బాధ్యతగా వ్యవహరించింది. కార్యక్రమంలో జూబ్లీహిల్స్ మహిళా మోర్చా నుండి గారపాటి అనంతలక్ష్మి, అల్లం సంగీతం, చెన్నూరు స్వప్న, నర్మదా, సుధారాణి, శ్రీలక్ష్మి, కాంతిరేఖ, స్వరూప, జ్ఞానేశ్వరి, నాగుబాయి నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరజవాన్ల సేవలను స్మరిస్తూ రిటైర్డ్ సైనికులను ఘనంగా సన్మానించారు. గాజుల సాంబశివరావు %-% ఇండియన్ ఎయిర్ ఫోర్స్, కొత్తూరు రమేష్ బాబు %-% ఇండియన్ నేవీ కమాండర్, నారాయణ %-% ఇండియన్ ఆర్మీ (ఆర్టిలరీ), వీరజవాన్ల సేవలు భారత దేశ గర్వకారణమని,



వారి త్యాగాలను గుర్తించి ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా సభ్యులు దేశభక్తి గీతాలు ఆలపించి, జాతీయ జెండా పట్ల గౌరవం తెలియజేసారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రియల్‌ఎస్టేట్ హాట్ స్పాట్‌గా బాలానగర్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: కూకట్‌పల్లి వై జంక్షన్‌కు అత్యంత సమీపంలో ఉన్నబాలానగర్ ప్రాంతం హైదరాబాద్ నగరంలో ఎక్కువ మంది కోరుకునే నివాసకేంద్రంగా శరవేగంగా మారుతోంది. ఎక్కడి నుంచైనా వెళ్లొచ్చే సౌలభ్యం,అన్నిరకాల జీవనశైలులు ,సౌకర్యవంత మైన ప్రాంతం,ఇళ్లు కొనాలనుకునే వారికి ఇది అనువైన ప్రాంతంగా మారింది. ఉత్తర, మధ్య హైదరాబాద్‌లు కలిసే ప్రాంతంలో ఉన్న బాలానగర్ కు ఎక్కడినుంచైనా చేరుకోవచ్చు. ఔటర్ రింగ్‌రోడ్డు సమీపం లోనే ఉండడం,జూబ్లీ బస్ స్టేషన్(జేబీఎస్),సికింద్రాబాద్ రైల్వేస్టేషన్,మెట్రోరైలు అన్నీ దగ్గర లో ఉండడంతో నగరంలో ఏమూలకైనా ఇక్కడినుంచి వెళ్లచ్చు. హైటెక్ సిటీ, జీనోమ్ వ్యాలీ,రక్షణ సంస్థలు, ప్రభుత్వరంగ సంస్థలకు వెళ్లడానికైతే బాలానగర్‌కు మించిన ప్రాంతం మరోటి లేదు.స్థానిక ప్రాంతం సామాజిక,వాణిజ్య కేంద్రంగా మారుతోంది. షాపింగ్ మాల్స్,సినిమా థియేటర్లు, ఎంటర్‌టైన్ మెంట్ జోన్లు, వీటన్నింటితో మంచి జీవనశైలికి, స్వయం సమృద్ధికి మారుపేరుగా రూపొందుతోంది. మహీంద్రా యూనివర్సిటీ, మల్లారెడ్డి హెల్త్ సిటీ లాంటి విద్యాసంస్థలు ఈ ప్రాంతానికి వన్నెతెచ్చాయి.అనేక ప్రముఖ స్కూళు ,, కాలేజీలు ఉన్నాయి.అగ్రశ్రేణి ఆస్పత్రులు కూడా సమీపం లోనే ఉన్నాయి. ఈ మార్పులన్నింటితో పాటు బాలానగర్‌లో లగ్జరీని తీసుకురావడానికి ప్రీమియం రెసిడెన్షియల్ ప్రాజెక్టుగా ఎ2ఎ హెూంల్యాండ్ సిద్ధమవుతోంది. ఎంతో ఆలోచనతో ప్లానింగ్, డిజైన్ చేసి ,నగరవాసులకు అనుకూలం గా ఉండేలా రూపొందించిన ఈ ఎ2ఎ హెూం ల్యాండ్‌లో అన్ని ప్లాట్లు విశాలంగా ఉంటూ అత్యాధునిక సదుపాయాలన్నీ కూడా ఉంటాయి. బాలానగర్ మెయిన్ రోడ్డు మీద ఈ ప్రాజెక్ట్ ఉండడంతో సులభంగా వెళ్లి రావచ్చు, ప్రశాంతమైన నివాస అనుభవం కూడా ఉంటుంది.దెవలపర్లు రూపొందిస్తున్న ఈ ఎ2ఎ హెూంల్యాండ్ కేవలం ఒక హౌసింగ్ ప్రాజెక్టు మాత్రమే కాదు, అప్‌వర్డ్ మొబిలిటీకి ఇది నిదర్శనం. కమ్యూనిటీలోపలే మంచి పచ్చదనంతో నిండిన ప్రాంతాలు, అన్ని అవసరాలూ తీర్చే క్లబ్‌హౌస్, పిల్లలకు ఆడుకునే సదుపాయాలు, 24/7 సెక్యూరిటీతో పూర్తి సౌకర్యాలను ఇది అందిస్తుంది. డబ్బుకు విలువ ఇవ్వాలని, అందుబాటులో ఉండాలని, తక్కువ జనసాంద్రత ఉన్న ప్రాంతంలో నివసించాలని, భవిష్యత్తులో విలువ పెరగాలని కోరుకునే ఇళ్ల కొనుగోలుదారులకు బాలానగర్‌లోని ఎ2ఎ హెూం ల్యాండ్ తెలివైన పెట్టుబడి అవుతుంది. మిగిలిన ప్రాంతాలకు,బాలానగర్‌కు ఉన్న ప్రధానమైన తేడా, నగరం మధ్యలో ఉండడం,జనసాంద్రత మరీ అంత ఎక్కువ లేకపోవడం, సంప్రదాయ డౌన్‌టౌన్ తరహా ధరలు ఉండడం. హైదరాబాద్ నగరంలో ఐటీ కారిడార్, విద్యాకేంద్రాలకు దగ్గరలో, ప్రజా రవాణా అంతా ఇంత అందుబాటులో ఉండే ప్రాంతాన్ని ఎంచుకోవడం చాలా కష్టం. అన్నీ బాలానగర్‌లోనే ఉన్నాయి. హైదరాబాద్ విస్తరిస్తోంది. బాలానగర్ వ్యూహాత్మక, స్మార్ట్, సామాజికంగా చైతన్యవంతంగా ఉన్న ప్రాంతంగా మారుతోంది. కనెక్టివిటీ బాగుండే జీవనశైలి కావాలనుకునేవారికి బాలానగర్ కేవలం ఒక నివాసప్రాంతం మాత్రమే కాదు భవిష్యత్తు ఆశాదీపం కూడా

A2A HOME LAND
Your Identity, Your Pride.

## రసాయన శాస్త్రంలో వై.కాలేషా వలికి పీహెచ్‌డీ



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి వై, కాలేషా వలి డాక్టరేట్ కు అర్హత సాధించారు. కొత్త కార్బోనిక్ అన్హైడ్రేస్ ఇన్హిబిటర్లుగా స్పైరోసైక్లిక్ సల్ఫోనామైడ్లు, అజైండోల్ హైడ్రాక్సామిక్ ఆమ్లాల యొక్క కేంద్రీకృత లైబ్రరీ డిజైన్, సంశ్లేషణ, లక్షణం ,జీవ అధ్యయనాలు చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ గుండ్ల రాంబాబు శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా వయోజన జనాభాలో దాదాపు ఆరు శాతం మందిని ప్రభావితం చేసే న్యూరోపతిక్ నొప్పి, అనేక చికిత్సా మార్గాలు అందుబాటులో ఉన్నప్పటికీ, ఒక ప్రధాన చికిత్సా సవాలుగా మిగిలిపోయినట్టు తెలియజేశారు. డాక్టర్ కాలేషా పరిశోధన కార్బోనిక్ అన్హైడ్రేస్ నిరోధంపై దృష్టి పెడుతుందన్నారు. ఇది నొప్పి అవగాహనతో సంబంధం ఉన్న నాడీ మార్గాలను మాడ్యులేట్ చేయడానికి ఒక కొత్త వ్యూహంగా అభివర్ణించారు. కాలేషా బృందం 52 కొత్త స్పైరోసైక్లిక్ సల్ఫోనామైడ్ ఆధారిత సమ్మేళనాలను రూపొందించి, సంశ్లేషణ చేసిందని తెలిపారు. ఇది ఎచ్సిఏ ఐఐ ఎచ్సిఏ విఐఐ %-%ఐసోఫామ్ లకు వ్యతిరేకంగా అసాధారణమైన నిరోధక చర్యను ప్రదర్శించాయన్నారు.ముఖ్యంగా, సంశ్లేషణ చేసిన రెండు సమ్మేళనాలు ప్రీక్లినికల్ మోడళ్లలో ప్రామాణిక ఔషధ అసిటాజోలమైడ్ తో పోలిస్తే ఉన్నతమైన నొప్పి క్షీణత, దీర్ఘకాలిక సామర్థ్యాన్ని ప్రదర్శించాయని తెలిపారు. డాక్టర్ కాలేషా సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బోనాల పండుగకు లింగోజిగూడ డివిజన్ సర్వం సిద్ధం

**ఆలయాల వద్ద శుభ్రత, లైటింగ్ ఏర్పాట్లపై కార్పొరేటర్ ధర్పల్లి సిబ్బందితో సమీక్ష**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :బోనాల పర్వదినాన్ని పురస్కరించుకుని లింగోజిగూడ డివిజన్ పరిధిలోని ఆలయాల వద్ద శుభ్రతా పనులు వేగవంతం చేయాలని జిహెచ్ఎంసి శానిటేషన్ విభాగం అధికారులను కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "డివిజన్ పరిధిలో బోనాలు జరిగే ప్రతి ఆలయంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలి. ఆలయాల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలి అని సానిటేషన్ సిబ్బందికి సూచించారు. అదేవిధంగా, రాత్రివేళ బోనాల కార్యక్రమాల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎలక్ట్రికల్ విభాగం అధికారులను ఆలయాల వద్ద తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు శాఖ సూచనల మేరకు, పండుగ సందర్భంగా భక్తిశ్రద్ధలతో బోనాలు జరుపుకోవాలని, బందోబస్తు నిర్వహణలో పోలీసులకు సహకారం అందించాలని కార్పొరేటర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జవాన్ ముకేశ్, శానిటేషన్ సూపర్వైజర్లు సంజీవ్, వినయ్, నాగరాజు, సత్యనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జోరు వానలో ఆదర్శ బస్తీలో పర్యటించిన కార్పొరేటర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలను సైతం లెక్కచేయకుండా కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ శనివారం ఆదర్శ బస్తీలో పర్యటించారు. ప్రతి ఏటా ముంపుకు గురవుతున్న బస్తీని రక్షించేందుకు ఇటీవల నూతన పైపులైన్ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ పైప్ లైన్ ద్వారా వర్షపు నీరు నాలాలో కలిసి విధంగా ఏర్పాటు చేశారు. 45 ఏళ్ల ఈ సమస్యను కార్పొరేటర్ పట్టుబట్టి పరిష్కరించడంతో బస్తీ వాసులకు ముంపు సమస్య తప్పినట్లు అయ్యింది. సమస్య తీవ్రతను తెలుసుకునేందుకు కార్పొరేటర్ వర్షంలో సైతం బస్తీలో పర్యటించడంతో బస్తివాసులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేష్, జైస్వాల్, శ్రీహరి, అజార్ ఫాసి, అఖిల్, అర్బాజ్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ వ్యతిరేకులను వదిలిపెట్టం

● ఆగస్టు 7న అఖిల భారత జాతీయ ఓబీసీ పదవ మహాసభ ● బీసీలను తప్పుదోవ పట్టిస్తున్న బిజెపి ● బీసీల రిజర్వేషన్లు పెంచాలంటే కడుపు మంట ఎందుకు ● ముస్లింల పేరు చెప్పి బీసీ రిజర్వేషన్లకు గండి కొడితే సహించం ● బిల్లు బాధ్యత బిజెపి ప్రజా ప్రతినిధులదే ● బిల్లు ఆమోదిస్తే పది లక్షల మందితో పరేడ్ గ్రౌండ్లో పూల వర్షం కురిపిస్తాం ● లేకుంటే వారంలో మా కార్యాచరణ ప్రకటిస్తాం ● ఓబీసీ మహాసభను జయప్రదం చేయండి ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీల 42 శాతం రిజర్వేషన్ల బిల్లును వ్యతిరేకించే ఏ పార్టీని వదిలి పెట్టమని, ఆమోదిస్తే అన్ని పార్టీల నేతలకు పరేడ్ గ్రౌండ్లో పది లక్షల మందితో సభ నిర్వహించి, హెలికాప్టర్లతో పూల వర్షం కురిపిస్తామని లేకుంటే రాళ్ల వర్షం తప్పదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఆగస్టు 7న గోవాలోని శ్యాంప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించే అఖిల భారత జాతీయ ఓబీసీ పదవ మహాసభకు పార్టీలకు అతీతంగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ సంక్షేమ సంఘం అనుబంధ విభాగమైన బీసీ మహిళ సంఘం అధ్యక్షురాలు బర్ల మని మంజరి అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇతర నేతలతో కలిసి మహాసభ గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గులాం గిరి చేయడానికి బీసీలు సిద్ధంగా లేరని, రాయితీలతో రాజీపడమని రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాటాలు చేస్తామని అన్నారు. బీసీల రిజర్వేషన్లను అగ్రకులాల వారు మాత్రమే వ్యతిరేకిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సైతం రాజ్యాధికారంలో జనాభా దామాషా ప్రకారం వాటా ఉండాల్సిందేనని ప్రకటించిన విషయం మరవకూడదన్నారు. మిగిలిన పార్టీలు కూడా ఈ విధానాన్ని ప్రకటించాలని కోరారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బీసీ సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాడని అన్నారు. ముస్లింల 10 శాతం రిజర్వేషన్ల వల్ల బీసీలకు దక్కుతున్న 32 శాతం రిజర్వేషన్లు తాము వ్యతిరేకిస్తున్నామని అనడం దురదృష్టకరమన్నారు. బీసీల రిజర్వేషన్లు పెంచాలంటే కడుపు మంట ఎందుకని ప్రశ్నించారు. బీసీల రిజర్వేషన్లు వ్యతిరేకిస్తున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామ్ చందర్రావును వదిలిపెట్టమని అన్నారు. ముస్లింల పేరు చెప్పి బీసీ రిజర్వేషన్లకు గండి కొట్టాలని చూస్తే సహించమన్నారు. పార్లమెంటులో బిల్లును ఆమోదించే బాధ్యత బిజెపి ప్రజాప్రతినిధులే అని చెప్పారు. బీసీల ద్రోహిగా బిజెపి మిగిలిపోవద్దని కోరారు. ప్రధాని మోడీని ఒప్పించి ఈ పార్లమెంటు సమావేశాల్లోనే రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్లో పెట్టించాలని విజ్ఞప్తి చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, రిజర్వేషన్లపై ప్రస్తుతం మూడు నాలుకల ధోరణిని అవలంబిస్తుండడం సిగ్గుచేటు అన్నారు. అన్ని పార్టీలు రిజర్వేషన్లను ఆమోదించాలని కోరారు. లేకుంటే వారంలో తమ భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని స్పష్టం చేశారు. రైతు ఉద్యమంలా రిజర్వేషన్ పోరాటం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు కుందారపు గణేష్ చారి, కుల్కచర్ల శ్రీనివాస్ విక్రమ్ గౌడ్ తారకేశ్వరి దేవకి సంధ్య సుజాత సమత యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారు

ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : పారిశుద్ధ కార్మికులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారని, వారి సేవలు వెలకట్టలేనివని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్ (పీపీఈ కిట్లను) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో ప్రజలంతా ఆరోగ్యంగా ఉండేలా చూస్తూ, కరోనా వంటి విపత్కర సమయంలో కూడా తమ సేవలు అందించారని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు తమ వ్యక్తిగత రక్షణ కోసం ఈ కిట్లను వినియోగించుకొని జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నరసింహ, ఏఎంహెచ్ఓ కవిత, ఎస్ఎఫ్ఏ లు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి - సుఖ ప్రయాణం చేయండి

వనస్థలిపురం సి.ఐ మహేష్గౌడ్



వనస్థలిపురం,మేజర్ న్యూస్ః రోడ్డు ప్రమాదాలు ఎపుడు, ఏ విధంగా సంభవిస్తాయో ఊహించడం కష్టం. క్షణాల్లో జీవితాలను తలకిందులు చేసే శక్తి ప్రమాదాలకు ఉంటుంది. అందుకే రహదారులపై ప్రయాణించేటపుడు అత్యంత జాగ్రత్తగా ఉండడం మనందరి బాధ్యత అని వనస్థలిపురం సి.ఐ. మహేష్గౌడ్ గుర్తు చేశారు. నిర్ణీత సమయాల్లో కార్యాలయాలకు, గమ్యస్థానాలకు చేరుకోవాలనే తొందర, అజాగ్రత్త, నిర్లక్ష్యం వంటివి ప్రమాదాలకు దారితీస్తాయని, వేగంగా వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటివి భారీ నష్టాలకు కారణమవుతాయని తెలిపారు. వీటి వల్ల వాహనదారులే కాకుండా, పాదచారులు, ఇతర వాహనదారులు కూడా తీవ్రంగా ప్రభావితమవుతారన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరు పోలీసుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. వేగ పరిమితిని పాటించాలని, రహదారులపై నిర్దేశించిన వేగ పరిమితిని మించవద్దని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని, సీటు బెల్ట్ ధరించాలని ఇది ప్రమాద సమయంలో తీవ్ర గాయాల నుండి రక్షిస్తుందని సూచించారు. అలసటతో డ్రైవింగ్ చేయవద్దని, రోడ్డు బధ్రత అనేది వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాదు, సామాజిక బాధ్యత కూడా అని ప్రతి ఒక్కరు గుర్తించి అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సి.ఐ మహేష్గౌడ్ తెలియజేశారు.

# రోడ్డు భద్రతపై పికెట్ బస్ డిపోలో అవగాహన కార్యక్రమం



మాదాపూర్ మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నార్త్ వెస్ట్ జోన్ అదనపు ట్రాఫిక్ డి.సి.పి సి. వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్, ట్రాఫిక్ జాయింట్ సి.పి జోయెల్ డేవిస్, ట్రాఫిక్ డి.సి.పి-1 రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు బేగంపేట టిటిఐ ఇన్స్పెక్టర్ నాగుల అశోక్ ఆధ్వర్యంలో శనివారం పికెట్ బస్ డిపోలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆర్.టి.సి డ్రైవర్లకు రోడ్డు భద్రతపై ప్రగాఢ అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా సి. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వాహనాలను నిర్లక్ష్యంగా నడపడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, రహదారులపై ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం సార్వత్రికంగా నిషేధించబడినది. ప్రాణం కన్నా విలువైనది ఏదీ లేదని, ప్రతి ఒక్కరు జీవిత భీమా చేసుకోవాలని సూచించారు. జీవన శైలిలో వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఇన్స్పెక్టర్ నాగుల అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రతిరోజూ సుమారు 80 లక్షల మంది ప్రయాణికులను రవాణా చేస్తోందని, ఒక బస్సు డ్రైవర్ బాధ్యతపై కోట్లాది జీవాలు ఆధారపడి ఉన్నాయని వివరించారు. ప్రతి డ్రైవర్ జాగ్రత్తతో బస్సును నడపాలని, నిర్లక్ష్యపు నడక ఎప్పుడూ విపత్తులకు కారణమవుతుందని హెచ్చరించారు. గోపాలపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ భాస్కర్ మాట్లాడుతూ డ్రైవర్లు తప్పనిసరిగా బస్సులను బస్సు బేలోనే నిలపాలని, ఓవర్ స్పీడ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ లాంటి నియమాలు ఉల్లంఘించరాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుమారు 65 మంది ఆర్.టి.సి డ్రైవర్లు, బేగంపేట టిటిఐ సిబ్బంది, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జిఆర్ హైదరాబాద్ జోన్ ఎం. రాజశేఖర్, డిపో మేనేజర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.%ఎ%రోడ్డు ప్రమాదాలు తక్కువయ్యేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# నల్లగండ్ల ఎస్సి స్మశాన వాటికను అభివృద్ధి చేయండి

## పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీకి బస్తీ వాసులు వినతి

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : నల్లగండ్లలోని స్మశాన వాటికలను అభివృద్ధి చేయాలనీ శనివారం నల్లగండ్ల ఎస్ సి బస్తీ వాసులు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బస్తీ వాసులు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ఎస్ సి స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని ,ప్రహరి గోడ ను నిర్మాణం చేపట్టి , మంచి నీటి వసతి కోసం బోర్ సౌకర్యం కల్పించాలని అదేవిధంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తూ విధి దీపాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గాంధీని కోరారు.దీంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ స్మశాన వాటిక ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, స్మశాన వాటికలో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన స్మశాన వాటిక ను త్వరలోనే అభివృద్ధి చేస్తామని, అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ, నల్లగండ్ల వాసులు రాజేంద్ర, ప్రభాకర్, డానియల్, చందర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# తొలిత్రైమాసికం ఐదువందల ఇరవై ఒక కోట్ల లాభంతో కరూర్ వైశ్యా బ్యాంక్

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కరూర్ వైశ్యా బ్యాంక్ 2025 జూన్ 30తో ముగిసిన ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికి గాను ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఈ త్రైమాసికంలో బ్యాంకు మొత్తం వ్యాపారం 1,96,024 కోట్లకు చేరుకోగా, గత ఏడాది ఇదే కాలంలో ఇది 1,70,059 కోట్లుగా ఉండింది. సంవత్సర ప్రాతిపదికన ఇది 15.27 శాతం వృద్ధిని చూపించింది. త్రైమాసిక ప్రాతిపదికన 5.07 శాతం పెరిగింది. డిపాజిట్లు 1,06,650 కోట్లుగా నమోదు కాగా, ఇది గత ఏడాది ఇదే కాలంలో ఉన్న 92,349 కోట్లతో పోల్చితే 15.49 శాతం పెరిగింది. త్రైమాసికంలో 4.48 శాతం వృద్ధి సాధించింది. మొత్తం అడ్వాన్సులు 89,374 కోట్లకు చేరగా, గత ఏడాది ఇదే కాలంలో 77,710 కోట్లుగా ఉండింది. దీనివల్ల 15.01 శాతం వృద్ధి నమోదైంది. త్రైమాసిక ప్రాతిపదికన 5.78 శాతం పెరుగుదల ఉంది. ఆర్ఎఎం క్రింద రుణ చిట్టా సంవత్సర ప్రాతిపదికన 5.68 శాతం, త్రైమాసికంలోనూ అదే స్థాయిలో 5.68 శాతం వృద్ధి చూపింది. సిఎఎస్ఎ నిష్పత్తి గతేడాది ఇదే కాలంలో 27.48 శాతంగా ఉండగా, త్రైమాసిక ప్రాతిపదికన 5.29 శాతం పెరిగింది. నికర వడ్డీ ఆదాయం 1,080 కోట్లుగా నమోదు కాగా, ఇది గతేడాది ఇదే కాలంలో 1,027 కోట్లుగా ఉండేది. దీంతో 5.16 శాతం వృద్ధి నమోదైంది. నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎం) 3.86 శాతంగా ఉండగా, గతేడాది ఇదే కాలంలో 4.14 శాతం ఉండింది. త్రైమాసిక ప్రాతిపదికన ఇది 19 బిపిఎస్ మేరకు తగ్గింది. ఇతర ఆదాయం సంవత్సర ప్రాతిపదికన 16.10 శాతం పెరిగింది. కమిషన్, ఫీజు ఆధారిత ఆదాయం 5.02 శాతం పెరిగి 251 కోట్లకు చేరింది, గత ఏడాది ఇది 239 కోట్లుగా ఉండేది. నిర్వహణ ఖర్చులు 721 కోట్లుగా ఉండగా, గత ఏడాది ఇదే కాలంలో 557 కోట్లుగా ఉండేవి. ఖర్చు ఆదాయ నిష్పత్తి 47.24 శాతంగా ఉంది. గతేడాది ఇదే కాలంలో ఇది 47.20 శాతంగా ఉండేది. ఈ త్రైమాసికంలో బ్యాంక్ నికర లాభం 521 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే త్రైమాసికంలో 459 కోట్ల లాభం వచ్చింది. సంవత్సర ప్రాతిపదికన ఇది 13.51 శాతం వృద్ధిని సూచిస్తుంది. పిపిఒపి 805 కోట్లుగా ఉండగా, గతేడాది 746 కోట్లుగా ఉండేది. ఇది 7.91 శాతం వృద్ధిని సూచిస్తుంది. గ్రాస్ ఎన్‌పిఎ 2024 జూన్ 30 నాటికి 1.32 శాతంగా ఉండగా, 2025 జూన్ 30 నాటికి 0.66 శాతానికి తగ్గింది. మొత్తంగా 66 బిపిఎస్ మెరుగుదల కనిపించింది. నెట్ ఎన్‌పిఎ 2024 జూన్ 30 నాటికి 0.38 శాతంగా ఉండగా, 2025 జూన్ 30 నాటికి 0.19 శాతానికి తగ్గింది. ప్రొవిజన్ కవరేజ్ రేషియో 2024లో 94.91 శాతం ఉండగా, ఈ త్రైమాసికానికి అది 96.76 శాతానికి పెరిగింది. కాపిటల్ అడిక్వసీ రేషియో (సిఆర్ఎఆర్) 2025 జూన్ 30 నాటికి 17.36 శాతంగా ఉంది. గత ఏడాది ఇదే సమయంలో ఇది 16.47 శాతంగా ఉండేది. టైర్-1 మూలధనం 16.33 శాతంగా ఉంది. రిస్క్ బేస్డ్ ఆసెట్ల పరిమాణం 69,441 కోట్లుగా ఉంది. బ్యాంక్ నెట్వర్క్ విస్తరణలోనూ అభివృద్ధి చూపింది. బ్రాంచీల సంఖ్య 888కి పెరిగింది. డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్ 1, ఏటీఎంలు మరియు క్యాష్ రీసైక్లర్లు కలిపి 2,226 ఉన్నాయి. బిజినెస్ కరెస్పాండెంట్లు 374 మంది ఉన్నారు. బ్రాంచీలలో 55 శాతం పాక్షిక పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. బోర్డు ఆఫ్ డైరెక్టర్లు 1:5 నిష్పత్తిలో బోనస్ షేర్లను జారీ చేయాలని నిర్ణయించారు. అంటే ప్రతి ఐదు ఈక్విటీ షేర్లకు ఒక కొత్త 2 విలువైన షేరు జారీ కానుంది. షేర్ హోల్డర్ల అనుమతితో ఇది అమల్లోకి రానుంది. కరూర్ వైశ్యా బ్యాంక్ ఈ త్రైమాసికంలో తన స్థిరమైన వృద్ధిని, భద్రతను, లాభదాయకతను కొనసాగించినట్టు ఈ గణాంకాల ద్వారా స్పష్టమవుతోంది.

# రహదారులిలా ఇండ్లకు చేరేదెలా

### బురద మయంగా శివారు కాలనీల రహదారులు
### రోడ్లు వేసి సమస్యలను పరిష్కరించాలంటున్న బిఎన్‌రెడ్డినగర్ శివారు కాలనీల వాసులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃగత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చాలా చోట్ల రోడ్లు దెబ్బతిని గుంతలుగా మారాయి. గుంతలుగ ఉన్న రహదారుల్లో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది ఇలా ఉంటే కాలనీలు ఏర్పడి ఏండ్లు గడుస్తున్నా కూడా ఇంకా మట్టి రోడ్ల తోనే కాలం వెల్లదీస్తున్న కాలనీల వాసుల అవస్థలు వర్ణణాతీతం. కురుస్తున్న వర్షాల మూలంగా మట్టి రోడ్లు ఉన్న కాలనీల వాసులు ఇండ్ల నుంచి బయటకు రావాలన్నా, తిరిగి ఇంటికి వెల్లాలన్నా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా నగర శివారు బిఎన్‌రెడ్డినగర్ డి విజన్ పరిధిలోని బృందావన్‌మెడోస్, శ్రీనివాసకాలనీ, సాభాగ్యనగర్ కాలనీల వాసులు అవస్థలకు గురవుతున్నారు. కాలనీలకు మట్టి రోడ్లే దిక్కవడం ఆ రోడ్లు సైతం వర్షపు నీటితో నిండి కుంటలుగా మారడంతో ఇండ్లకు చేరుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు. కాలనీలు ఏర్పడి ఏండ్లు గడుస్తున్నాయి. అందరిలా తాము కూడా జిహెచ్ఎమ్‌సి టాక్స్‌లు కడుతున్నాము కానీ తమకు మాత్రం కావాల్సిన కనీసమౌళిక సదుపాయలు కూడా కల్పిండం లేదని కాలనీల వాసులు వాపోతున్నారు. అధికారులు స్పందించి శివారు కాలనీలు అయిన బృందావన్‌మెడోస్, శ్రీ శ్రీనివాస కాలనీ, సౌభాగ్యనగర్ కాలనీలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కాలనీల వాసులు కోరుతున్నారు.

# వివేకానంద నగర్ కాలనీ డివిజన్ ప్రజలు వర్షాల వల్ల అప్రమత్తంగా ఉండాలి

### సీనియర్ నాయకుడు నాయినేని చంద్రకాంత్ రావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ లోని ప్రజలు ఎలాంటి సమస్యలు తలెత్తినా తక్షణమే తన దృష్టికి తీసుకు వస్తే సంబంధించిన అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాయినేని చంద్రకాంతరావు తెలిపారు. ఈ నేపథ్యంలో డివిజన్ లోని సమస్యలు కానీ, అభివృద్ధి పనుల గురించి కానీ ఏమైనా ఉంటే పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తో, సంబంధించిన అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించేలా చేస్తానని తెలిపారు. ఈ మేరకు కాలనీ లో అనుపమ హాస్పిటల్ వెనుక రోడ్డు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సర్వదా కృషి చేస్తున్నారని, కానీ ప్రతిపక్షాలు దీనిపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఈవిధమైన



అసత్య ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు. ఈనేపథ్యంలో ప్రస్తుతం అకాల వర్షాలు కారణంగా, సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరం ఉంటే తప్ప ముఖ్యంగా చిన్నారులు ఎవరు బయటకు రావద్దని డివిజన్ లోని కాలనీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాయినేని చంద్రకాంతరావు తెలిపారు.

# నేడు వనస్థలిపురం ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో మెగా హెల్త్ క్యాంప్

### కాలనీల వాసులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
### లయన్స్ క్లబ్ వనస్థలిపురం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃలయన్స్ క్లబ్ వనస్థలిపురం వారి ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ ఆదివారం ఉదయం వనస్థలిపురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఫ్రీ మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు క్లబ్ ప్రతినిదులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ వైద్య నిపుణులతో నిర్వహించే ఈ వైద్య శిబిరంలో డయాబెటిస్, న్యూరాలజీ, డెంటల్, కంటి, ఇఎన్‌టి, గ్యాస్ట్రో, సాధారణ వైద్యపరీక్షలు, కార్డియాలజీ, గైనకాలజీ తదితర వ్యాధులకు తగిన పరీక్షలు నిర్వహిస్తారని అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించే ఈ వైద్య శిబిరంలో కాలనీల వాసులు పాల్గొని తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ వనస్థలిపురం ప్రతినిదులు తెలియజేశారు.

# డిజిటల్ యుగంలో పెరుగుతున్న కంటి సమస్యలు: ప్రిస్టిన్ ఐ హాస్పిటల్స్‌లో ప్రత్యేక కేంద్రం ప్రారంభం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: డిజిటల్ ప్రపంచంలో కంటి ఆరోగ్యంపై పెరుగుతున్న ముప్పును దృష్టిలో ఉంచుకుని, ప్రిస్టిన్ ఐ హాస్పిటల్స్ టెక్ నిపుణులు మరియు టీనేజర్లను ముఖ్యంగా ప్రభావితం చేస్తున్న డ్రై ఐ (కళ్ళు పొడిబారడం) సమస్యకు పరిష్కారం కల్పించేందుకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ డ్రై ఐ ను ప్రారంభించనుంది. ఈ కేంద్రాన్ని జూలై 30న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ విషయాన్ని ప్రిస్టిన్ ఐ హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు, ప్రసిద్ధ కార్నియా, క్యాటరాక్ట్ %ఽ% రిఫ్రాక్టివ్ సర్జన్ డా. సి. జగదీష్ రెడ్డి శనివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. డ్రై ఐ %-% జీవనశైలి మహమ్మారి ఒకప్పుడు వృద్ధులకే పరిమితమైన డ్రై ఐ వ్యాధి, ఇప్పుడు టెక్ నిపుణులు మరియు టీనేజర్లలో జీవనశైలి కారణంగా వేగంగా విస్తరిస్తోందని డా. రెడ్డి తెలిపారు. "ఇది సాధారణ కంటి సమస్య కాదు ు ఇది డిజిటల్ యుగంలోని ఆరోగ్య సంక్షోభం," అని ఆయన హెచ్చరించారు. డేటా ప్రకారం, 70% ఐటీ ఉద్యోగులు మరియు 40% పట్టణ టీనేజర్లు డ్రై ఐ లక్షణాలతో బాధపడుతున్నారు. రోజుకు 4 గంటలకుపైగా స్క్రీన్ చూసే టీనేజర్లలో ఈ సమస్య రాబోయే కాలంలో మరింత తీవ్రమవుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అత్యాధునిక చికిత్సలకు కేంద్రం హైదరాబాద్ ఐటీ హబ్‌లో రాయదుర్గం మెట్రో సమీపంలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక కేంద్రం అత్యాధునిక డయాగ్నస్టిక్ పరికరాలతో అమర్చబడి ఉంది. ఇందులో టియర్ ఫిల్మ్ అనలైజర్, మీబోగ్రఫీ, లిపివ్యూ ఇమేజింగ్ లాంటి పరికరాలు, లిపిఫ్లో, బ్లెఫ్ఎక్స్, మీబోఫ్లో లాంటి చికిత్సలు అందుబాటులో ఉంటాయి. 'స్క్రీన్ స్మార్ట్' పేరిట ప్రత్యేకంగా కార్పొరేట్ ఉద్యోగుల కోసం కంటి సంరక్షణ ప్యాకేజీలను రూపొందించారు. బ్లింక్ సంక్షోభం %-% అవగాహన అవసరం తక్కువ రెప్పలు కొట్టడం, ఎయిర్ కండిషన్డ్ గదుల్లో ఎక్కువ సమయం గడపడం, కాంటాక్ట్ లెన్స్‌ల దీర్ఘకాల వినియోగం వంటి అంశాలు డ్రై ఐకి ప్రధాన కారకాలు. ఈ నేపథ్యంలో, ప్రిస్టిన్ విజన్ ఫౌండేషన్ "బ్లింక్ బ్రేక్" అనే అవగాహన ఉద్యమాన్ని ప్రారంభించనుంది. ప్రతి 20 నిమిషాలకు, 20 అడుగుల దూరంలోని వస్తువును 20 సెకన్ల పాటు చూడాలని సూచించే 20-20-20 నియమం ను ప్రచారం చేయనున్నారు.

పేదలకు కూడా అందుబాటులో చికిత్స అవుట్‌రీచ్ క్యాంపులు, మొబైల్ క్లినిక్స్ ద్వారా ప్రిస్టిన్ ఫౌండేషన్ వలస బస చేస్తున్న మరియు పేద కుటుంబాలకు కూడా డ్రై ఐ స్క్రీనింగ్, చికిత్స సేవలు అందించనుంది. లాభాపేక్షలేని ఈ కార్యక్రమం ద్వారా "నివారించగల పరిస్థితుల వల్ల ఎవరూ చూపును కోల్పోకూడదు" అనే లక్ష్యాన్ని తీసుకుంది. స్క్రీన్ టైమ్ కాదు ు స్క్రీన్ మైండ్‌ఫుల్నెస్ "ఇది ఇక ఆరోగ్య సమస్య మాత్రమే కాదు, ఆధునిక జీవనశైలికి సంబంధించిన ఓ అవగాహన ఉద్యమం కావాలి," అని డా. రెడ్డి తెలిపారు. "ఈ కేంద్రం కేవలం ఒక ప్రారంభం మాత్రమే. సమగ్ర కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే మా ధ్యేయం."

# ఇంజనీర్స్ కాలనీలో పర్యటించిన జోనల్ కమీషనర్ హేమంత్ పాటిల్, కార్పోరేటర్ రాగుల

### పార్కు స్థలాన్ని అభివృద్ది చేస్తాం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఇంజనీర్స్ కాలనీలో స్థానిక కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి జిహెచ్‌ఎమ్‌సి ఈస్ట్ జోనల్ కమీషనర్ హేమంత్ పాటిల్ పర్యటించారు. ఈ సందర్భంగా వారు కాలనీలో కబ్జాకు గురైన పార్కు స్థలాన్ని పరిశీలించారు. కాలనీల వాసులతో చర్చించిన అనంతరం పార్కు స్థలాన్ని అభివృద్ధి చేసి పార్కుగా తీర్చి దిద్దుతామని, పార్కులో జిమ్ ఏర్పాటుకు కూడా కృషి చేస్తామని ఈ సందర్భంగా కమీషనర్ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ కాలనీల వాసులు తమ తమ కాలనీలలో ఉన్న సమస్యలను వివరిస్తు సమస్యల పరిష్కారానికి కృ షి చేయాలని కోరారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లిన కార్పోరేటర్‌కు కాలనీల వాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ డిప్యూటీ కమీషనర్ మల్లికార్జునరావు, ఇఇ కర్తీక్, ఇప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రఫి, ఏఈ విఘ్నేశ్వరి, హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ నేలపాటి రామారావు, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శైలికుమార్, రామ్మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, అర్జున్, బీమ్‌రెడ్డి, సుబ్బారావు, క్రిష్టియన్ కాలనీ ప్రసిడెంట్ హరేందర్‌రెడ్డి, మల్లికార్జున్‌నగర్ కాలనీ ప్రసిడెంట్ ప్రేమ్‌కుమార్, నిరంజన్, ఆర్టీసి కాలనీ అధ్యక్షులు ముకుందరాజు, జైపాల్‌రెడ్డి, వాసుచౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ రావుల గిరిధర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కౌలె జగన్నాథం




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనపర్తి జిల్లా ఎస్సీ రావుల గిరిధర్‌ను అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ఆధ్వర్యంలో మహాసభ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా జగన్నాదం ఎస్సీ గిరిధర్‌ను శాలువాతో సత్కరించారు. సత్కరించిన వారిలో మహాసభ మహిళా అధ్యక్షురాలు జ్యోతి, విశ్వకర్మ ఐక్య సంఘం పటాన్‌చెరు నియోజకవర్గం అధ్యక్షులు కంజర్ల క్రిష్ణమూర్తి, మధుచారి, రాజేందర్‌చారిలు ఉన్నారు.

# నాన్ రెసిడెన్షియల్ ప్రాపర్టీ దారులందరికీ ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికేట్ జారీ, ఫీజు వసూలు బాధ్యత డిప్యూటీ కమిషనర్‌లదే

- వారంలో ఒకరోజు కోర్టు ధిక్కరణ కేసుల పురోగతిపై జోనల్ కమిషనర్లు సమీక్షించాలి
- ఆస్తి పన్ను వసూలు లక్ష్యం సాధించాలి: కమిషనర్ ఆర్ వి కర్ణన్




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): నాన్ %-% రెసిడెన్షియల్ ప్రాపర్టీ, ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికెట్ జారీ తో పాటు ఫీజు వసూలు బాధ్యత సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లదే అని జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి.కర్ణన్ తేల్చి చెప్పారు. శనివారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆస్తిపన్ను వసూలు, ట్రేడ్ లైసెన్స్, పెండింగ్ కేసుల పై కమీషనర్ ఆర్.వి.కర్ణన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ... గ్రేటర్ హైదరాబాద్ నగరంలో 3.5 లక్షల నాన్ %-% రెసిడెన్షియల్ ప్రాపర్టీ లు ఉన్నాయన్నారు. అన్ని నాన్ %-% రెసిడెన్షియల్ ప్రాపర్టీ లకు ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికెట్ జారీ చేయాలన్నారు. ప్రతి వారం జోనల్ కమీషనర్లు తమ పరిధిలో ఎన్ని నాన్ రెసిడెన్షియల్ ప్రాపర్టీ లు ఉన్నాయి, ఎన్నింటికి ట్రేడ్ లైసెన్స్ జారీ పన్ను వసూలు పురోగతిని తెలిపే వివరాలు అందించాలన్నారు.నాన్ రెసిడెన్షియల్ ప్రాపర్టీ దారులు అందరూ తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకునేలా చూడాలన్నారు. గత సంవత్సరం జులై నెలలో ఆస్తి పన్ను లక్ష్యం సాధింపులకు అనుగుణంగా ఈ నెలలో కూడా అంతకు తగ్గకుండా ఆస్తి పన్ను వసూలు చేయాలన్నారు. టాక్స్ వసూలు ద్వారానే ఉద్యోగులు నెలసరి వేతనాలు తో పాటుగా మౌలికసదుపాయాలు కల్పించడం జరుగుతున్నా నేపథ్యంలో నిర్దేశించిన లక్ష్యం మేరకు వసూలు చేయాల్సిందే నాని అందుకు డిప్యూటీ కమిషనర్లు బాధ్యత అన్నారు. ఇదే సమావేశంలో అన్ని రకాల కోర్టు కమిషనర్ జోనల్ కమిషనర్ లు, డిప్యూటీ కమిషనర్ లు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ సమీక్ష నిర్వహించారు. అన్ని రకాల కోర్టు కేసులను త్వరగా క్లియర్ చేసేందుకు జోనల్ స్థాయిలో వారంలో ఒకరోజు తప్పనిసరిగా సమీక్షించాలని జహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ జోనల్ కమిషనర్ లను ఆదేశించారు.టౌన్ ప్లానింగ్ విభాగంలో కోర్టు కేసుల పరిష్కారంపై డిప్యూటీ కమిషనర్ లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. హైకోర్టు జారీ చేసిన పెండింగ్ ఆదేశాలను సమీక్షించి, నిర్ణీత సమయంలోపు ఆదేశాలను పాటించేలా వివరణ ఇవ్వాలని చెప్పారు. నిర్దేశిత సమయంలోగా కౌంటర్ అఫిడవిట్ ను దాఖలు చేయాలన్నారు. యుఎస్ఎస్ఆర్ నంబర్‌ను లీగల్ కేస్ మాడ్యూల్‌లో అప్‌లోడ్ చేయాలి.

**జీహెచ్ఎంసీ అధికారులు,సిబ్బందిపై దాడులను సహించం.** జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బందిపై దాడులు ఉపేక్షించమని కమిషనర్ ఆర్ వి స్పష్టం చేశారు. బంజారాహిల్స్ రోడ్ నెం 12లోని ఎమ్మెల్యే కాలనీ ప్రధాన రహదారిపై రోడ్డును ఆక్రమించి ప్రహరీ నిర్మాణం చేస్తున్న వ్యక్తినీ ప్రశ్నించిన జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ సిబ్బందిపై కత్తితో దాడికి యత్నించిన ఘటన పై సమావేశంలో కమిషనర్ ఆరా తీశారు. జూబ్లీ హిల్స్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య ఘటన వివరాలు కమిషనర్ కు తెలిపారు. దాడికి యత్నించిన వ్యక్తి పై ఫిలిం నగర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశామని చెప్పారు. పోలీసులు ఆ వ్యక్తినీ అరెస్ట్ కూడా చేశారని తెలిపారు. బాధ్యుల కు శిక్ష పడేలా కేసును ఫాలో అప్ చేయాలన్నారు. ఎవరైనా బెదిరింపు ఘటనలు పాల్పడితే తమ దృష్టికి తేవాలన్నారు. జీహెచ్ఎంసీ స్టాఫ్ దాడులకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కమిషనర్ (లీగల్ ) సత్యనారాయణ, జోనల్ కమిషనర్ లు అనురాగ్ జయంతి, అపూర్వ చౌహాన్, భోర?డే హేమంత్ సహదేవరావు, రవి కిరణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహన చోరీల ముఠా అరెస్టు

## వివరాలను వెల్లడించిన మియాపూర్ ఏసిపి శ్రీనివాస్





మియాపూర్,మేజర్ న్యూస్ : ద్విచక్ర వాహనాలు దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను మియాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. 5 మంది నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి వద్ద నుండి 17 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను సంబంధించిన వివరాలను మియాపూర్ ఇన్స్పెక్టర్, శివప్రసాద్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రమేష్ నాయుడుతో కలిసి మియాపూర్ ఏసిపి శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉండే పుల్యాల ఉమాశంకర్ తన ఇంటి ముందు రాయల్ ఇన్ ఫ్లీడ్ వాహనం పార్క్ చేసి నిద్ర పోయాడు. తెల్లవారి లేచి చూసేసరికి అతని బైక్ కనబడలేదు. దీంతో బైక్ చోరీకి గురైంది అంటూ మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని డీఐ రమేష్ నాయుడు తన సిబ్బందితో కలిసి దర్యాప్తు ప్రారంభించాడు. దర్యాప్తులో భాగంగా బాన్సువాడకు చెందిన సోహైల్ గ్యాంగ్ మియాపూర్, చందానగర్, రామచంద్రపురం పోలీసు స్టేషన్ల పరిధిలో బైక్ చోరీలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. సోహైల్ పలు కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చాడు.అయినా తన తీరు మార్చుకోలేదు. షేక్ అహ్మద్, సల్మాన్ ఖాన్, షేక్ అర్మాన్ గౌస్, అల్మాస్ షేక్, సోహెల్ అలీ, కిస్మత్ అలీలతో కలిసి ఒక గ్యాంగ్ ను ఏర్పాటు చేసుకున్నాడు. వీరు నగరంలోని మియాపూర్, చందానగర్ తదితర చోట్ల హై హేండ్ బైక్ లను చోరీలు చేసి కామారెడ్డి, బాన్సువాడ తదితర ప్రాంతాల్లో అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. అలాహర్ సైబరాబాద్, రాచకొండ, హైదరాబాద్ కమిషనరేట్ల పరిధిలో కూడా నిందితులు బైక్ చోరీకి పాల్పడినట్లు తెలిపారు. నిందితులపై మూడు కమిషనరేట్లలో మొత్తం 10 కేసులు నమోదయ్యాయని ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు. ప్రధాన నిందితుడు షేక్ షోహేల్ పై కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ లో ఆరు కేసులు నమోదైనట్టు వెల్లడించారు.షేక్ షోహేల్ ఒక ముఠాను ఏర్పాటు చేసి వారి సహాయంతో నగరంలో రాత్రుళ్ళు బైక్ చోరీలకు పాల్పడుతున్నాడని, చోరీ చేసిన బైక్ లను వివిధ రాష్ట్రాల్లో అమ్ముతున్నట్లు గుర్తించారు. ఈ చోరీ కేసులో ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకోగా అందులో ఇద్దరు మైనర్లు ఉన్నారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుండి 17 బైక్ లు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న నిందితుల కోసం పోలీసుల గాలింపు చేపట్టారు. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన సీఐ శివప్రసాద్, డీఐ రమేష్ నాయుడు, ఇతర సిబ్బందిని ఏసీపీ శ్రీనివాస్ అభినందించారు.

## ట్యాంక్‌బాండ్ శ్రీకట్ట మైసమ్మ ఆలయంవద్ద తాత్కలికంగా ట్రాఫిక్ దారిమళ్ళింపు-ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పి. వెంకటలక్ష్మి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర ట్రాఫిక్-2 డి.సి.పి. ఎ. రాములు,అదనపు డి.సి.పి.ట్రాఫిక్-2 ఎస్.మోహన్‌కుమార్‌లు శనివారం గాంధీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పి. వెంకటలక్ష్మితోకల్సి ట్యాంక్‌బాండ్‌లోని శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం చౌరస్తాను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రోజు ఈ మార్గంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో సోమవారంనుంచి శుక్రవారం వరకు ప్రతి రోజు ఉదయం 8.00 గంటలనుంచి 11.00 గంటలవరకు తాత్కలికంగా ట్రాఫిక్‌ను దారిమళ్ళిస్తున్నట్లు వారు తెలిపారు. గత వారం రోజులుగా భారీ వర్షాల కారణంగా ఈ మార్గంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో గాంధీనగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పి.వెంకటలక్ష్మికి తగిన ఆదేశాలను జారీ చేయడం జరిగిందని,ఈ ఆదేశాలు సోమవారంనుంచి శుక్రవారం వరకు అమలులోకి వస్తాయన్నారు. స్టీల్ బ్రిడ్జిపైనుంచి,కిందివరకుగల ఇందిరా పార్కు వరకు ట్రాఫిక్‌ను దారిమళ్ళిస్తున్నట్లు వాహనాదారులందరు విధి నిర్వహణలోనునన తమ పోలీసులకు పూర్తిగా సహకరించాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పి. వెంకటలక్ష్మి తెలిపారు.

## బాత్‌రూమ్‌కు వెళ్ళివస్తానని‌చెప్పి పసిపాపను వదిలిపెట్టి అదృశ్యం అయిన కన్న తల్లి



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః గుర్తు తెలియని ఓతల్లి తన ఏడాదిపైనున్న పాపను కోఠిలోనిసుల్తాన్‌బజార్ ప్రభుత్వ మెటర్నిటీ ఆసుపత్రిలో వదిలిపెట్టి వెళ్ళి పోయిన సంఘటన సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఇన్‌స్పెక్టర్ పి. నరసింహ తెలిపిన వివరాల ప్రకారం.... సుల్తాన్‌బజార్ ప్రభుత్వ మెటర్నిటీ ఆసుపత్రికి ఓ.పి. విభాగానికి ఓ మహిళా తన ఏడాదికిపైగానున్న పాపతో వైద్య పరీక్షలకోసం వచ్చింది. కొంత సమయం తర్వాత సదరు మహిళ తాను మూత్రశాలకు వెళ్ళి వస్తానని పక్కనేనున్న మరో మహిళకు పాపను అప్పగించి వెళ్ళింది. మూత్రశాలకు వెళ్ళిన ఆ మహిళా రెండు గంటలు అయిన తిరిగి రాకపోయే సరికి, తోటి మహిళలందరుకల్సి ఆసుపత్రి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఆసుపత్రి సిబ్బంది సమాచారం మేరకు తమ పోలీసులు అక్కడికి చేరుకుని,పాపను పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారు. అనంతరం ఆ పాపను యూసుఫ్‌గూడలోని శిశు విహార్‌కు తరలించారు. ఈకేసును నమోదు చేసుకుని ఎస్.ఐ. వేణు ధర్యాప్తు చేస్తున్నారు.

## అనుమానస్పద స్థితిలో సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి మృతి



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః రోడ్డుగుండా నడుచుకుంటూఇ వెళ్ళుతున్న ఒ వ్యక్తికి ఆకస్మాత్తుగా గుండెపోటు వచ్చి రోడ్డుపైనే కుప్పకూలిపోయిన సంఘటన సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఇన్‌స్పెక్టర్ పి. నరసింహ తెలిపిన వివరాల ప్రకారం.... నిజామాబాద్ పట్టణంకు చెందిన శరత్ చంద్ర (44) కింగ్‌కోఠి ఆసుపత్రివైపునుంచి నడుచుకుంటూ సుల్తాన్‌బజార్ పాత పోలీస్ స్టేషన్ సమీపంలోకి రాగానే , ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అతను అక్కడే కుప్పకూలిపోయాడు. రోడ్డుమీద కుప్పకూలిన ఆ వ్యక్తిని స్థానికులు గమనించి స్థానిక పోలీసులకు తగిన సమాచారం అందించడంతో తమ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని,అంబులెన్స్‌లో ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా, అక్కడి డాక్టర్లు అతన్ని పరీక్షించిన డ్యూటీ డాక్టర్ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించడం జరిగిందని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈక కేసును ఎస్.ఐ. ముజ్తబా అలీ కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

# భూ బదిలీ వేగవంతానికి జిహెచ్ఎంసి -రక్షణ శాఖల కీలక సమావేశం




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హెచ్ సిటీ ద్వారా ఈ ఓ సి సెంటర్ చుట్టూ ప్రత్యామ్నాయ రోడ్ల నిర్మాణం కోసం ఆర్మీ ఆర్డినెన్స్ కార్ప్స్ (%ూబాజ%) సెంటర్‌లోని రక్షణ శాఖ భూములను బదిలీ చేయడంపై చర్చించడానికి, కమిషనర్ ఆర్.వి కర్ణన్ శనివారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ల్యాండ్ లీగల్ డైరెక్టర్ బ్రిగేడియర్ ఎస్.కె. చెట్టి నేతృత్వంలో రక్షణ అధికారులతో ఉన్నత స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు.కీలకమైన మౌలిక సదుపాయాల హెచ్ సిటీ ప్రాజెక్టు కోసం తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ?960.00 కోట్లు మంజూరు చేసింది. దీనికి సంబంధించిన టెండర్ ప్రక్రియలు త్వరలో ప్రారంభించనున్నారు.ఈ సమావేశంలో ప్రాజెక్టుకు అవసరమైన 42.20 ఎకరాల భూ బదిలీ ప్రక్రియ వేగిరం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం ప్రభావిత రక్షణ భూమికి బదులుగా సమాన విలువ గల భూమినీ. ఇవ్వాలని రక్షణ శాఖ అధికారులు కమిషనర్ ను కోరారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ జోన్, చుట్టుపక్కల ప్రయాణికులకు రద్దీని తగ్గించడానికి కనెక్టివిటీని పెంచడానికి ఈ ప్రాజెక్ట్ దోహదం చేస్తుందని కమిషనర్ ఆర్ వి కర్ణన్ అన్నారు.రక్షణ శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ, ప్రత్యామ్నాయ రోడ్డు పనులను సకాలంలో పూర్తి చేయడంపై దృష్టి పెట్టామని జిహెచ్ఎంసి కమిషనర్ తెలిపారు.ఈ వ్యూహాత్మక రోడ్డు నెట్‌వర్క్ సాయుధ దళాల కార్యాచరణ అవసరాలను కొనసాగిస్తూ, ముఖ్యంగా సున్నితమైన రక్షణ నియంత్రణలో ఉన్న ప్రాంతాలలో పౌర ట్రాఫిక్ రద్దీని గణనీయంగా తగ్గించనుంది.చీఫ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) భాస్కర్ రెడ్డి, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్, చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ రావు మరియు జిహెచ్ఎంసి నుండి డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ భూసేకరణ రామ్ నాయక్ ప్రాజెక్టు ఈ ఈ రోహిణి, ఏఓసి సెంటర్ నుండి స్టాఫ్ ఆఫీసర్ ల్యాండ్ అండ్ లీగల్ విజు సుందరేశ నయాబ్ సుబేదార్ షబ్బీర్ ఖాన్ పాటు హాజరైన కీలక అధికారులు ఉన్నారు.

# అరుదైన మహాకవి డాక్టర్ సినారె




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : డాక్టర్ సి నారాయణ రెడ్డి కవిత్వమే జీవన సర్వస్వంగా గడిపిన అరుదైన మహాకవి అని వక్తలు కొనియాడారు.తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో డాక్టర్ సి నారాయణ రెడ్డి 94వ జయంతి ఉత్సవం,డాక్టర్ అఫ్సర్ కు డాక్టర్ సి.నారాయణరెడ్డి సాహితీ పురస్కార ప్రదానోత్సవం జరిగింది. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ముఖ్య అతిథి ప్రముఖ సినీ దర్శకులు, నిర్మాత బి. నర్సింగ్ రావు అఫ్సర్ కు 25 వేల రూపాయల నగదు, జ్ఞాపిక,ప్రశంసాపత్రం, శాలువాతో ఘనంగా సత్కరించారు. నర్సింగరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డాక్టర్ అఫ్సర్ ప్రతిభావంతుడైన కవి అన్నారు. వస్తువు ,శిల్పం రెండిటిని సమన్వయించుకొని ఆధునిక కవిత్వాన్ని సుసంపన్నం చేస్తూ కొత్త తరానికి ప్రభావశీలుడైన కవిగా వెలుగొందుతున్నారని అన్నారు.ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ.. డాక్టర్ సి.నారాయణరెడ్డి పరిషత్తుకు అధ్యక్షులుగా పాతికేళ్లపాటు పనిచేసి పరిషత్తును వెలిగించారని తెలిపారు.ఆయన పాఠాలు వినడమే కాకుండా, పిహెచ్డి పరిశోధన ఆయన పర్యవేక్షణలో చేశానని, పరిషత్తులో ఆయన వద్ద ప్రధాన కార్యదర్శిగా 16 సంవత్సరాలు సేవలందించే భాగ్యం కలిగిందని తెలిపారు.ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య స్వాగతోపన్యాసం చేస్తూ.. డాక్టర్ నారాయణ రెడ్డి అధ్యక్షులుగా మొట్టమొదటిసారి తెలుగు భాషకు ప్రాచీన హోదా ఉద్యమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. సినారే కాలంలోనే పరిషత్తు స్వర్ణోత్సవం, వజ్రోత్సవం, సప్తతి ఉత్సవం జరుపుకుందని, కొన్ని దశాబ్దాల భవితవ్యానికి ఆయన బాటలు వేశారని చెన్నయ్య తెలిపారు.పురస్కార స్వీకర్త అమెరికా పెన్సిల్ వేనియా విశ్వవిద్యాలయం దక్షిణాసియా విభాగం అధ్యాపకులు డాక్టర్ అఫ్సర్ ఈ సందర్భంగా కొత్తతరం కవుల కవిత్వంలో కొత్తదారుల గురించి ప్రసంగించారు. ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యులు డా.ఏ సిల్మా నాయక్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

# సేవా రంగంలో ఉత్తమ అవార్డు అందుకున్న లీలాప్రసాద్

హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : మియాపూర్ మాతృశ్రీ నగర్ ప్రాంతానికి చెందిన లీలా ప్రసాద్ గత 14 సంవత్సరాలుగా గ్రేటర్ హైదరాబాద్ నగరంలో చేస్తున్న సేవా కార్యక్రమాలకు విశ్వ గురువు వరల్డ్ రికార్డ్స్ వారిచే సేవా రంగంలో ఉత్తమ అవార్డు సాధించారు. శనివారం బాచుపల్లి ఎస్ వి గ్రాండ్స్ లో ఘనంగా జరిగిన కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు జడ్జి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా లీలా ప్రసాద్ మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ నగరంలో ముఖ్యంగా మియాపూర్ డివిజన్ పరిధిలో, నగరంలో వివిధ ప్రాంతాల్లో వివిధ కార్పొరేట్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంపులు, మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు, వివిధ హాస్పిటల్స్ లలో ఫీజు లో రాయితీ సదుపాయాలు కల్పించడం. కరోనా వంటి క్లిష్ట సమయంలో ఆహార పొట్లాలు అందించడం, ప్రముఖ వైద్యులచే ఆన్లైన్ వైద్య సదుపాయాలు కల్పించడం, పేద విద్యార్థులకు కార్పొరేట్ కాలేజీల్లో ఫీజుల్లో రాయితీలు కలిపించడం.ప్రభుత్వ పాఠశాలల్లో పరీక్షా సమయంలో ఎగ్జామ్ కిట్లు అందించడం. అనాథ శరణాలయం లో పిల్లలకు స్కూల్ బ్యాగ్ అందించడం. ప్రముఖ ఎన్నారై చేతనా ఫౌండేషన్ చైర్మన్ వెనిగళ్ళ రవికుమార్ సహకారంతో మహిళా సాధికారత కల్పించడం కోసం పేదవారికి వారి స్వయం జీవనోపాధి




అనగా వారు స్వయంగా జీవితాలు ల నిలబడటం కోసం కుట్టు మిషన్లు పంపిణీ గ్రైండర్ల పంపిణీ, తోపుడు బండ్లు పంపిణీ చేశామని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి తాను సిద్ధమని తెలిపారు. తనకు రాజకీయాలతో సంబంధం లేకుండా సేవ లక్ష్యం సేవే మార్గం అనే లక్ష్యంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## నిలోఫర్ ఆసుపత్రిని సందర్శించిన ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషణర్ ఎస్.సంగీత సత్యానారాయణ





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ఆరోగ్య,వైద్య అండ్ కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ ఎస్. సంగీత సత్యనారాయణ శనివారం మధ్యాహ్నం తన వైద్య బృందంతోకల్సి ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. జి. విజయ్‌కుమార్ ,స్రి.ఎస్.ఆర్.ఎం.ఓ. డా. సిహెచ్. నాగజ్యోతి,ఇతర వైద్య అధికారులు వారికి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఇటీవల సీజనల్ జ్వరాల కేసుల గురించి,ఆ కేసులను ఏవిధంగా ఆసుపత్రి వైద్యాధికారులు ఏవిధంగా ఏదుర్కొంటున్నారో, ఆసుపత్రిలో వైద్య పరికరాలను మరింత పెంచడానికి అవసరమైన చర్యల గురించికూడ ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె పిడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌నుకూడా సందర్శించి,అక్కడ పి.ఐ.సి.యు. ఇన్‌ఛార్జీ ప్రొ. డా. సుచిత్రను సీజనల్ జ్వరం కేసులపై పూర్తి నివేదికను అందజేయాలని ఆదేశించారు. అనంతరం కమీషనర్ సెంటర్ ఆఫ్ ఏక్సలెన్స్‌నుకూడ సందర్శించి,దానిని మరింత సమాచారంతో,యూజర్ ఫ్రెండ్లీగా ఏలా చేయాలనే దానిపై బృందానికి విలవైన ఇన్‌పుట్‌లనుకూడ అందించారు. ఆ తర్వాత ఆసుపత్రిలోని లెవెల్-3 వార్డునుకూడ సందర్శించి మొత్తం వైద్య బృందం చేస్తున్న కృషిని ఆమె ప్రత్యేకంగా వైద్య బృందానికి శుభకాంక్షలు తెలియజేశారు.

# పద్మశ్రీ శ్రీ మందకృష్ణ మాదిగను సన్మానించిన చెన్నమనేని స్రవంతి



కూకట్ పల్లి మేజర్ న్యూస్:బోయిన్ పల్లి మల్లారెడ్డి గార్డెన్ లో మాధవరం కాంతారావు మిత్రమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల అలై బలై కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు తో కలిసి రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ లు హాజరయ్యారు. మందకృష్ణ మాదిగను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జి కిషన్ రెడ్డి, ఈటెల రాజేందర్, మందకృష్ణ మాదిగ సమాజానికి పేదల కోసం పోరాడుతున్న పోరాట ప్రతిమ అమోఘమని కొనియాడారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గోపాల్ రావు, నర్సింగరావు, నరసింహ చారి, నవీన్ గౌడ్, కృష్ణంరాజు, శ్రీనివాస్, మహిళా నాయకురాలు రేణుక, సైదమ్మ, మమత మీనా లతోపాటు పలువురు జిల్లా నాయకులు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల రావుకు.. "విశ్వగురు "వరల్డ్ రికార్డు పురస్కార ప్రధానం




చార్మినార్, మేజర్ న్యూస్ : నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలను, నైపుణ్య అభివృద్ధిలో విశేష ప్రతిభ కనబర్చినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాల రావు ప్రతిష్టాత్మకమైన "విశ్వగురు" వరల్డ్ రికార్డు పురస్కారాన్ని అందుకున్నారు. శనివారం నగరంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జల్లిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ చేతులమీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ మేనేజింగ్ డైరెక్టర్ సత్యవోలు రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శనివారం సెట్విన్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కె.వేణుగోపాల రావు మాట్లాడుతూ "విశ్వ గురు" వరల్డ్ రికార్డు పురస్కారాన్ని అందుకోవడం సంతోషంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వ అండదండలతో, సంపూర్ణ సహకారాన్ని అందించిన కారణంగా "విశ్వ గురు" వరల్డ్ రికార్డు పురస్కారం అందుకోవడం సాధ్యమైందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్ విషయంలో చూపుతున్న ఆదరణ, రాష్ట్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకాటి శ్రీహరి, సెట్విన్ చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి, రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజాన్ వంటి వారి సంపూర్ణ సహాయ సహకారాలతోనే అవార్డు రావడం జరిగిందని అన్నారు. ఇటువంటి పురస్కారాలు అందుకోవడం మూలంగా మరింత రెట్టింపు ఉత్సాహంతో సేవలు చేసే అవకాశం కలుగుతుందని అన్నారు.